వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
గురువారం 21, సెప్టెంబర్ , 2023 16 పేజీలు

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి




2లో.. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

# ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే?

- అక్టోబర్ 3న రాష్ట్రానికి కేంద్ర ఎన్నికల సంఘం
- 3 రోజుల పాటు వరుస సమావేశాలు
- ప్రచారం మరింత ముమ్మరం చేయనున్న రాజకీయ పక్షాలు

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :** జమిలీ ఎన్నికలు జరుగుతాయని చేసిన ప్రచారం వాస్తవదూరమనేది ప్రస్తుత రాజకీయ పరిస్థితులను చూస్తే అర్థమవుతుంది. షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయని కొద్ది రోజులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బిజెపి సమావేశాల్లో పాత్రికేయుల సమావేశాల్లో స్పష్టం చేశారు. జమిలీ ఎన్నికల ప్రస్తావన బిజెపి జాతీయ అధిష్టానం తీసుకొచ్చినప్పటికీ ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి.

వివరాలు 2 లో..



## రుణమాఫీ లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన లక్షరూపాయల లోపు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో రుణమాఫీ జీవో 58, 59,

16లో..

### అనుకున్నదొకటి ఒక్కటి

# జరిగింది మరొకటి

**ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్:** అనుకున్నది ఒక్కటి జరిగింది మరోకటి అన్న రీతిగా తయారయింది గణేష్ ఉత్స కమిటీల పరిస్థితి. ఎన్నికల కాలం కావడంతో ఈసారి గణేష్ విగ్రహాలు పోటీ చేసే ఎమ్మెల్యే అభ్యర్థులే భరిస్తారని ఎంతో ఆశతో ఉన్న ఉత్సవ కమిటీల ఆశలపై నీళ్లు చల్లినట్లయింది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి ఉంటే దాదాపు ఆయా నియోజకవర్గాలలో వివిధ పార్టీల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులే పోటీలుపడి విగ్రహాల ఖర్చులు భరించేవారు. కానీ పరిస్థితి అందుకు భిన్నంగా మారడంతో ఏం చేయాలో తోచక గణేష్ ఉత్సవకమిటీ నిర్వాహకులు ఆలచనలో పడ్డారు.

- ముందుకురాని ప్రజాప్రతినిదులు
- విగ్రహాల ఖర్చులు భరించిన మండలస్థాయి నేతలు, ఉత్సవ కమిటీలు

2 లో..



### నాసిరకం విత్తనాలు విక్రయిస్తే

# చర్యలు తప్పవు



16లో...

**హన్మకొండ,ప్రభాతవార్త :** నాసిరకం విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.బుధవారం కాజీపేటలో గల ఎరువుల దుకాణంను ఆకస్మికంగా తనిఖీ చేశారు.రికార్డులు,స్టాక్ నిల్వలు,బిల్లు పుస్తకాలు,స్టాక్ ఇన్వాయిస్‌లను పరిశీలించారు.

# అనుకున్నదొకటి ఒక్కటి జరిగింది మరొకటి

(మొదటి పేజీ తరువాయి..)

మున్సిపాల్టీలలో కూడా 50పైననే ఉంటాయి అంటే ప్రజలందరు ఈ వినాయక ఉత్సవాలలో పాల్గోంటారు. ఈవిగ్రహాలు ఇచ్చిన దాతలపేరు ఈతొమ్మిది రోజులు చెబుతూనే ఉంటారు. దీంతో ఎంతోకొంత అ వ్యక్తిపైసానుభూమి పెరిగి అది ఓట్ల రూపంగా మారే అవకాశం లేకపోలేదు. అందుకే ప్రతిసారి స్థానిక నాయకులుఎంతో కొంత ఖర్చు భరిస్తారు. అది ప్రతి ఏటా కొనసాగుతూనే ఉంటుంది. కొంత అయా వార్డుల్లోని వారుఅయా కాలనీలలోని వారుకొంత భరించి ఈ వినాయక ఉత్సవాలను జరుపుతారు. కాని ఈ సారి అతిప్పలు ఉండవు అనుకుంటే అందుకు బిన్నంగానే పాత సాంప్రదాయమే కొనసాగింది. ఉత్సవ కమిటీలే ముందుకు వచ్చి విగ్రహాలను కొనుగోలుచేసి మండపాలవద్దకు తీసుకునిపోయ్యారు. మండపాలలో గణేస్ మహరాజు కొలువు దీరి భక్తులనుండి పూజలు అందు కుంటున్నాడు . పోటి చేసే అభ్యర్ది విగ్రహల ఖర్చుభరించాలి అంటె తక్కువలో తక్కువ 80లక్షలనుండి కోటివరకు భరించాల్సి ందే. అయితే ఇంకా ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం జరుతాయోలేదో అనేదానిపై కూడాఅనుమానాలు ఉన్నాయి. కొందరు జమిలి ఎన్నికలని మరికొందరు అనుకున్న సమయంలోనేఅని మరికొందరు మొత్తాని ఎన్నికలు ఎప్పుడుఅనేదానిపై కొంత గందరగోళం ఉండటతో ఇంత డబ్బుఎందుకుముందస్తుగాఖర్చు చెయ్యడం ఎందుకుఅనేది పోటిచేసే వారు ముందుకు రాకపోవడాని కారణంగా బావిస్తున్నారు. ఇప్పట్టికైతే ఒక్కబిర్ఎస్ మాత్రమే అభ్యర్దులను ప్రకటించింది వారంరోజుల క్రితం ఎవ్వరూ ప్రచారం చెయ్యవద్దని కెసిఆర్ చెప్పిన విషయం విదితమే. ఇదే సమయంలో బి పాం ఇచ్చెనాటికి ప్రకటించిన వారినే ఉంచుతారోలేదంటే మరోకరి పేరును ప్రకటిస్తారోఅనే అనుమానాలు కూడాఉండటంతో తటపటాయించినట్లు తెలుస్తుంది. ఇదే సమయంలో కాంగ్రెస్ అభ్యర్దులు ఎవ్వరో అనేది పోటిపడుతున్న వాళ్లకే తెలియదు ఈ విగ్రహాలకు ఎలాంటి సహకారం ఇచ్చెఅవకాశం లేదు సీటురాన్వీండి అప్పుడు ఇస్తామని చెబుతున్నారు. ఇక బిజెపి పరిస్థితి కూడా ఇదే వినాయక విగ్రహాలకు రాజకీయపార్టీలనేతలు పోటిలో ఉండే అభ్యర్దులే మొత్తం ఖర్చులు భరిస్తారని జోరుగా ప్రచారం జరిగినా అచరణలో అమలుజరలేదు చివరికి గతంలో అదారపడిన వారి వద్దకే వెళ్లి విగ్రహాలు తెచ్చారు. మొత్తంగా స్థానిక నేతలు ప్రదానంగా మండలంలోని బిఅర్ఎస్ కాంగ్రెస్, బిజెపి నాయకులు తమ రాజకీయ ఉనికి కోసం ఖర్చుభరించాల్సి వచ్చింది. కొందరు నేతలు నాలుగు రోజుల ముందే ఊరువిడిచి వెళ్లిపోయి విగ్రహాలు ఏర్పాటు చేసిన తర్వాత వచ్చారు. ఎమ్మెల్యేఅభ్యర్దులనుండి ఏలాంటి సహకారం అందకపోవడంతో అ బరువంతా స్థానిక నేతలపైననే పడింది తర్వాతనైనా ఏమైనా భరిస్తారో లేదంటే చూడాలి.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

## ఘనంగా పింగిలి డిగ్రీ కళాశాలలో ఓరియెంటేషన్ ప్రోగ్రాం ప్రారంభం



**హన్మకొండ, ప్రభాతవార్త**

విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల స్వయంప్రతిపత్తిలో డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియెంటేషన్ ప్రోగ్రాం కళాశాల ప్రధానాచార్యులు లెఫ్టినెంట్ అచార్య బి. చంద్రమౌళి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాను కూడా ఢిల్లీలో మహిళా కళాశాలలోనే ఉన్నత విద్యను అభ్యసించానని చెప్పారు. విద్యార్థినిలను తమకు ఇష్టం వచ్చిన కోర్స్ చదువుకునే సదవకాశం ఉందని ఇప్పటి సిలబస్ కాదని కాబట్టి విద్యార్థులు ఏకగ్రతతో చదువుకొని కళాశాలలో జరిగే అన్ని సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొలని ఉద్బోదించారు. కళాశాలలో ఎన్నో వసతులు ఉన్నందునవాటిని ఉపయోగించుకుని అత్యున్నత స్దానానికి చేరుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. సుహాసిని, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పార్వతి, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ డి. రామకృష్ణ, కళాశాల అన్ని విభాగములు అధిపతులు పాల్గొన్నారు.

# ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే ?

మొదటి పేజీ తరువాయి

కేంద్ర ఎన్నికల సంఘం అక్టోబర్ 3న రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో షెడ్యూల్ ప్రకారమే రాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరుగుతాయని రాజకీయ పక్షాల్లో చర్చనీయాంశమైంది. అదే విధంగా కాంగ్రెస్ సెంట్రల్ ఎన్నికల కమిటీ సభ్యుడు మాజీ మంత్రి, మాజీ టిపిసిసి అధ్యక్షుడు , నల్లగొండ ఎంపి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా షెడ్యూల్ ప్రకారమే రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరగుతాయనిబుధవారం స్పష్టం చేశారు. నేటి నుంచిప్రచారం ముమ్మరం చేస్తామని ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేస్తామని ఉత్తమ్ స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అమలు సాధ్యపడదన్నారు. జనగణన నియోజకవర్గాల పునర్విభజన పూర్తి కాకముందే 33 శాతం మహిళా రిజర్వేషన్ చట్టసభల్లో ఎలా సాధ్యపడుతుందని ఉత్తమ్ ప్రశ్నించారు. 2026 తరువాతే ఈ బిల్లు అమలు జరగనున్నట్లు పేర్కొంటున్నారు. రాజకీయ పరిస్థితులు గమనిస్తుంటే జమిలీ ఎన్నికలు జరిగే అవకాశాలు కనుచూపు మేరలో కనిపించడం లేదు. ఎన్నికల ప్రచార వేడి పెరగనుంది. వారం రోజుల్లో సెంట్రల్ కాంగ్రెస్ సెంట్రల్ ఎన్నికల కమిటీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ప్రకటించనుంది. ఈ మేరకు కమిటీ సభ్యుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి టికెట్ల ఖరారుపై స్పష్టత ఇచ్చారు. బిజెపి కూడా వారం రోజుల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్ల వివరాలను ప్రకించనుంది. ఈ నేపథ్యంలో షెడ్యూల్ ప్రకారం ఎన్నికల నిర్వహణలో భాగంగా అక్టోబర్ 3న కేంద్ర ఎన్నికల సంఘం సభ్యులు రాష్ట్రానికి రానున్నారు. వరుసగా మూడు రోజుల పాటు సమావేశాలు నిర్వహిస్తారు. అక్టోబర్ 5 తరువాత రాష్ట్ర శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు రాజకీయ పక్షాలు భావిస్తున్నాయి. ఎన్నికలు ఆలస్యమవుతాయని అధికార బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నప్పటికీ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఇప్పటికీ రాష్ట్ర బిజెపి, కాంగ్రెస్ నాయకులు మాత్రం షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరుగుతాయని స్పష్టం చేస్తున్నారు. రాష్ట్రానికి వచ్చే కేంద్ర ఎన్నికల సంఘం సభ్యులు అధికారులు, రాజకీయ పక్షాల నాయకులతో సమావేశాలు నిర్వహించనున్నారు. కలెక్టర్లు, ఎస్‌పిలు దర్యాప్తు సంస్థలతో సమావేశాలు ఏర్పాటు చేయనున్నారు. చత్తీస్‌ఘఢ్, మధ్యప్రదేశ్, రాజస్తాన్, మిజోరం, రాష్ట్రాల్లో కేంద్ర ఎన్నికల సంఘ బృందం పర్యటన ముగిసింది. తెలంగా ణ రాష్ట్రంలో అక్టోబర్ 3 నుంచి 5 వరకు పర్యటిస్తారు. అనంతరం ఎప్పుడైన నోటిఫికేషన్ రావచ్చని అంటున్నారు. 2018 శాసనసభ ఎన్నికల షెడ్యూల్‌ను అక్టోబర్ 6న ప్రకటించారు. డిసెంబర్ 7న రాష్ట్రంలోని 119 శాసనసభ స్థానాలకు పోలింగ్ జరిగింది. డిసెంబర్ 11న ఫలితాలు ప్రకటించారు. జరగబోయే ఎన్నికలు ఎన్ని దశల్లో నిర్వహిస్తారనేది నోటిఫికేషన్ విడుదల తర్వాతే స్పష్టత రానుంది. జిల్లా స్థాయిల్లో అధికారులు మాత్రం ఓటర్ల నమోదు, ఈవిఎం పనితీరు, చెక్కు ఓటర్లు, కొత్త ఓటర్ల నమోదు తదితర కార్యక్రమాలు బిజీబిజీగా ఉన్నారు. ఈ నెల 19న కొత్త ఓటర్ల నమోదు దరఖాస్తు స్వీకరణ ముగిసింది. గ్రామాల్లో విచారణ జరిపి 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఓటు హక్కు అవకాశం కల్పిస్తారు. అక్టోబర్ 4న తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నారు. గత కొద్ది రోజులుగా కలెక్టర్లు, ఆర్డీఒలు, తహశీల్దార్లు, సిబ్బంది ఓటర్ల నమోదు, మార్పులు , చేర్పులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఓటర్ల తుదిజాబితా రూపొందించడం తదితర పనుల్లో మునిగి తేలుతున్నారు. అక్టోబర్ 4న తుది జాబితా విడుదలకు చర్యలు తీసుకుంటున్నారు. ఇదిలా ఉండగా కేంద్ర ఎన్నికల కమిషనర్ల బృందం అక్టోబర్ 3న రాష్ట్ర పర్యటనకు వచ్చి జాతీయ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పక్షాలతో సమావేశమై అభిప్రాయ సేకరణ చేస్తుంది. ఎన్నికల్లో ధనం, మద్యం, ఇతర ప్రలోభాలు అక్రమాల నిర్మూలనకై తీసుకోవాల్సిన చర్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దర్యాప్తు సంస్థలతో చర్చించి సూచనలు, సలహాలు ఇవ్వనున్నారు. అక్టోబర్ 4న రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలు, పోలీసు కమిషనర్లతో సమావేశమై క్షేత్రస్థాయిలో ఎన్నికల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించనున్నారు. అక్టోబర్ 5న స్వీప్ కార్యక్రమ అమలు తీరుతెన్నులనుసిఈసి బృందం పరిశీలించనుంది. ఓటర్లలో చైతన్యం కల్పించేందుకు జిల్లా కేంద్రాల్లో స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దివ్యాంగులు, యువ ఓటర్లతో వారు మాట్లాడుతారు. రాష్ట్ర ప్రచారకర్తలైన సినీరంగ క్రీడా సెలబ్రెటీలతో సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో పరిపాలన, పోలీసుశాఖ ఉన్నతాధికారులతో సమావేశమై ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలపై తగిన సూచనలు, సలహాలు ఇవ్వనున్నారు. ఇక ఎన్నికల ప్రచార హోరును రాజకీయ పార్టీలు ముమ్మరం చేయనున్నాయి. టికెట్ల కోసం దరఖాస్తులు చేసుకున్న ఆశావాహులు ఖరారుకై ఎదురుచూస్తున్నారు. ప్రకటించగానే ప్రచారం ముమ్మరం చేయనున్నారు.

# పదిహేను రోజుల్లో జీవో 59 ప్రక్రియను పూర్తి చేస్తాం

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల




**కొత్తగూడెం, సెప్టెంబర్ 20 - ప్రభాతవార్త:**

జీవో 59 ప్రక్రియను 15 రోజుల్లో పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్‌డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి పంట రుణాలుమాఫీ, నూతన రుణాలు మంజూరు, ఎరువుల సరఫరా, జీవో 58,59, గృహలక్ష్మి, ఆసరా పింఛన్లు, సోషల్ వెల్ఫేర్, ఇంటి పట్టాలు, తెలంగాణకు హరితహారం తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, అటవీ అధికారి కిష్టా గౌడ్, డీఆర్‌డీవో మదుసూధన్ రాజు, డీఆర్‌వో రవీంద్ర నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# జి.ఓ.59 దరఖాస్తుల వసూళ్లుకు చర్యలు చేపట్టాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**ఖమ్మం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :**

జి.ఒ.59 క్రింద వచ్చిన దరఖాస్తులకు డిమాండ్ మేరకు అక్టోబరు నెలాఖరు నాటికి పూర్తి స్థాయిలో వసూళ్ల జరిగేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం హైద్రాబాదు నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.ఒ.59 క్రింద డిమాండు నోటీసులు, చెల్లింపుల పురోగతిపై



జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో జి.ఒ.59 క్రింద రెగ్యులరైజేషన్ ప్రక్రియకు సంబంధించి మొదటి, రెండవ విడత డిమాండ్ నోటీసులు పూర్తిస్థాయిలో జారీచేయడం జరిగిందని, డిమాడు వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో మున్సిపల్ కమీషనర్, తహశీల్దార్లు పర్యటించి లబ్ధిదారులచే చెల్లింపులు పూర్తి స్థాయిలో జరిగే విధంగా చర్యలు చేపడుతున్న ఆయన అన్నారు. అక్టోబరు నెలాఖరులోగా డిమండ్ పూర్తి మొత్తం వసూలుకు కార్యాచరణ చేస్తున్నట్లు ఆయన అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ డి. మదుసూదన్ నాయక్, కలెక్టరేట్ పర్యవేక్షకులు మదన్‌గోపాల్ పాల్గొన్నారు.

# 1.30కోట్ల రూపాయల సీసీ రోడ్లను ప్రారంభించిన ప్రభుత్వవిప్ రేగా

**అశ్వాపురం, సెప్టెంబర్20, ప్రభాతవార్త.**

మండలంలోని మల్లెలమడుగు, రామచంద్రాపురం పంచాయతీలలో 1.30కోట్ల రూపాయలతో నిర్మించిన 26సీసీ రోడ్లను బుధవారం ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ప్రారంభించారు. ఇందులో మల్లెలమడుగు పంచాయతీలో 17సీసీ రోడ్లు, రామాచంద్రాపురం పంచాయతీలో 9సీసీ రోడ్లు వున్నాయి. రెండు గ్రామాల ప్రజలు రేగాకు పూలతో, మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కేవలం కేసీఆర్‌తోనే సాధ్యమని, పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాలలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశానన్నారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా వుందని, ఆయనపై వున్న నమ్మకంతో ప్రజలు వివిధ పార్టీలనుండి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు.

# డెంగ్యూకి పూర్తి చికిత్సను అందుబాటులోకి తేవాలి : బీఎస్పీ

**ఏటూరునాగారం రూ రల్ ప్రభాతవార్త:** బహుజన్ సమాజ్ పార్టీ ములుగు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఈసం కృష్ణ ఆధ్వర్యంలో బిఎస్పి ములుగు అసెంబ్లీ ఇంచార్జ్ గడ్డం బిక్షపతి గౌడ్, ములుగు అసెంబ్లీ ప్రెసిడెంట్ యెంపెల్లి వీరిస్వామి, ములుగు అసెంబ్లీ మహిళా కన్వీనర్ జగన్నాథం భాగ్యలక్ష్మి, బీఎస్పీ ములుగు అసెంబ్లీ మాజీ అధ్యక్షులు చౌలం వికాస్, అసెంబ్లీ నాయకులు చిర్ర రాజు, బిఎస్పీ ఏటూరునాగారం మండల నాయకులు ఎండి యాకుబ్ పాషా, బివిఎఫ్ ములుగుజిల్లా కన్వీనర్ వావిలాల కిషోర్ తదితర బృందంతో ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. ఈ హాస్పిటల్‌లో, డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్, వైరల్ జ్వరాలతో బాధపడుతున్న పేషేంట్స్ ను, డయాగ్నోక్ సెంటర్‌ను, డయాలసిస్ సెంటర్‌ను, ఎక్స్ రే విభాగాన్ని, స్వీపింగ్, శానిటేషన్, అంశాలను పరిశీలించారు. అనంతరం పేషేంట్స్ తో మాట్లాడి వారి సమస్యలను తెలుసు కున్నారు. ఈ సామాజిక ఆసుపత్రిలో డెంగ్యూ జ్వరాలతో వచ్చిన పేషేంట్స్ కు డెంగు నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారే తప్ప డెంగ్యూకి సంబంధించిన ట్రీట్మెంటు ఇక్కడ అందుబాటులో లేక పెషేంట్స్ ని ములుగుకు రిఫర్ చేస్తు ఉన్నారు. ములుగులో కూడా డెంగ్యూ పెషేంట్లకు సరైన సమయంలో వైద్యం ఉందక ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి. మలేరియాకు ముందస్తు చికిత్స ఏమి చేయడం లేదు. అదేవిధంగా ఈ సామాజిక ఆసుపత్రి చుటుపక్కల ఉన్న ఏడు మండలాల నుండి పేద ప్రజలు అధిక సంఖ్యలో జ్వరాలతో వస్తున్నందున 50 పడకలు సరిపోవడం లేదు.



డెంగ్యూ జ్వరానికి సంబంధిచిన చికిత్స కోసం జనరల్ ఫిజీషియన్లను ఎండిలను ప్లేట్లేట్ చికిత్స కోసం తగిన మిషనరీను, మందులను అందుబాటులో ఉంచుతూ డెంగ్యూకు పుర్తిస్థాయి చికిత్స ను ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రిలో అందుబాటులో ఉంచాలని, ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క సమక్షంలో చేరికలు

### -కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సీతక్క



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్తం:** మండల కేంద్రంలోని, మండల మహిళా అధ్యక్షురాలు కర్ల అరుణ, టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్, కూరపాటి వేణు, ఏటూరునాగారం మండల పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ జాతీయ కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు గింజి దుర్గేష్, గంజి రమేష్, అంబారిఖని కృష్ణ, సేలంద్ర కిరణ్ కుమార్, భగత్, గోపి తదితరులను ఎమ్మెల్యే సీతక్క కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే, తొమ్మిదిన్నర సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.500 గ్యాస్, వృద్దులకు నెలకు రూ. 4000 పెన్షన్, ఇందిరమ్మ ఇల్లు రూ.5లక్షల సాయం, ఆరోగ్యశ్రీ పథకం రూ. 5లక్షల వరకు ఉచితం, 24 గంటల ఉచిత కరెంట్, ఏకకాలంలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, భూమిలేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12వేల రూపాయలు ప్రతి ఏడాది, రైతు బీమా, మద్దతు ధర, ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని, పంట నష్టపోతే తక్షణ నష్టపరిహారం అందిస్తుందని అన్నారు.

## మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

**మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్20, ప్రభాతవార్త**

మహబూబాబాద్ మండలంలోని రోటిబండ తండాకు చెందిన బానోత్ సురేష్(25)ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని సోదరుడు నరేష్ కథనం ప్రకారం.. బార్యభర్తలగొడవల నేపథ్యంలో గత రెండు రోజుల క్రితం మనస్థాపానికి గురైన సురేష్ మిరపచేనుకుపిచికారి చేసే మోనోక్రోటోపాస్ మందు త్రాగాడు. విషయం తెలుసుకొని అతన్ని మహబూబాబాద్ ఏరియాఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా బుధవారం తెల్లవారు జామున మృతిచెందాడనివైద్యులు తెలిపినట్లు ఆయన పెర్కొన్నారు. సోదరుని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొనిదర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై రాంచరణ్ తెలిపారు.

## గంజాయి మత్తులో యువకుల వీరంగం



### -ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు

### -ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం

**బయ్యారం, సెప్టెంబర్20, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం మండలకేంద్రంలో గంజాయి, మద్యం మత్తులో యువకులు వీరంగం సృష్టించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం..మండలకేంద్రంలోని సాయిబాబా గుడి సమీపంలో ఈ నెల 19నరాత్రి మార్కెట్ గోడౌన్ వద్ద యువకులు ఆకుల వినయ్,గొడుగు చింటులు గంజాయి సేవిస్తుండగా అదే ప్రదేశంలో ఉన్న అంకం గణేష్, బీరెల్లి హేమంత్‌రెడ్డిలు సిగరేట్ సేవిస్తుండగా ఇరువర్గాల మధ్య మాటా మాటా పెరిగి వివాదం చోటుచేసుకుందన్నారు. గంజాయి సేవిస్తున్న వినయ్, చింటులు పదునైన ఆయుధంతో గణేష్, హేమంత్‌రెడ్డిలను విచక్షణ రహితంగా తీవ్రంగా గాయపరిచారన్నారు. ఎస్సై ఉపేందర్‌ను వివరణ కోరగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జిల్లా కేంద్రంలో విషజ్వరంతో బాలుడి మృతి

**భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 20, ప్రభాతవార్తః**



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రెడ్డికాలనీలో విషజ్వరంతో బాలుడు మృత్యు వాత పడ్డాడు. రెడ్డికాలనీకి చెందిన తిరునహరి విజయ్ మౌనిక దంపతుల కుమారుడు లిఖిత్ ఈ ఆదివారం జ్వరం బారీన పడ్డాడు. స్థానికంగా ఉన్న ఆసుపత్రుల్లో చికిత్స అందించినప్పటికి జ్వరం తగ్గుముఖం పట్టలేదు. దీంతో మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్‌కు పంపించగా డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లు వైద్యులు ధృవీకరించారు. చికిత్స అందిస్తున్నప్పటికి పరిస్థితి విషమించి బుధవారం మృత్యువాత పడ్డాడు. లిఖిత్ మృతితో తల్లిదండ్రులు బోరున విలపించారు. ఓ ప్రైవేటు పాఠశాలలో లిఖిల్ విద్యనభ్యసిస్తున్నాడు.

## అంతర్ రాష్ట్ర దొంగ పై పీడీ యాక్ట్

### మడికొండ పోలీస్ స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ వేణు

**వరంగల్ క్రైం సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చోరీలకు పాల్పడిన అంతర్ రాష్ట్ర దొంగపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్ పిడియాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కడప జిల్లాకు చెందిన అంటగిరి రాజు అలియాస్ నాగరాజ్ కు వరంగల్ పోలీస్ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వులను మడికొండ పోలీస్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ బుధవారం చర్లపల్లి కారాగారంలో అందజేశారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు ఈ సంవత్సరం మార్చ్ మాసంలో తాళం వేసి వున్న చోరీ లకు పాల్పాడటం నిందితుడిని మడికొండ పోలీసులు గత నెల పదవ తేదీన అరెస్ట్ చేసి సుమారు ఏడు అక్షల విలువ గల 103 గ్రాముల బంగారు, 824 గ్రాముల వెండి ఆభరణాలు 19 వేల నగదును పోలీసులు స్వాదీనం చేసుకున్నారు.

# నేరాలు-దారుణాలు

## గిరిజన గురుకుల బాలుర కళశాల ప్రిన్సిపాల్‌గా బుచ్చయ్య



**కాటారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

గిరిజన గురుకుల బాలుర కళశాల నూతన ప్రిన్సి పాల్‌గా వృక్షశాస్త్ర అధ్యాపకులు జె.కె.బుచ్చయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. కళశాల నూతన ప్రిన్సి పాల్(ఎఫ్ఏసి) బాధ్యతలు నిర్వహించిన బుచ్చయ్యకు పుష్పగుచ్చం, శాలువతో కళశాల పూర్వ ప్రిన్సి పాల్ హెచ్.రాజేందర్, సిబ్బంది సిరిసిల్ల శ్రీనివాస్, జక్కు వీరయ్య, బి.రాజు, ఉపాధ్యాయులు సాదరంగా స్వాగతం పలికారు.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గొడుగుల పంపిణీ



**కాటారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలో కాకా వెంకటస్వామి ఫౌండేషన్ ద్వారా పెద్దపల్లి మాజీ ఎంపి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు గురువారం గొడుగులను పంపిణీ చేసినట్లు బిజేపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, చింతకాని ఎంపిటీసీ ఉడుముల విజయ రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో బిజేపి జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య, మహిళా మోర్చా నడిగోట శ్రీవాణి, ఓబిసీ మోర్చా శ్రీశైలం, మంత్రి సునీల్, జాడీ లక్ష్మణ్, వెంకట్ రెడ్డి, మేడ రజిత తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ నాగరాజుకు ఆశావర్కర్‌ల వినతి



**కాటారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్‌ల న్యాయమైన డిమాండ్లను 24వరకు చర్చులు జరిపి పరిష్కరించకుంటే 25నుండి నిరవధిక సమ్మె చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈమేరకు కాటారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఏ.నాగరాజుకు బుధవారం కాటారం మండల ఆశావర్కర్‌లు వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో ఆశాలు రాజేశ్వరి, పద్మ, లత, లలిత, సమ్మక్క, స్వరూపరాణి, రమాదేవి, రుక్సానా, సుజాత, జయప్రద తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ్ హీ సేవాలో మహిళల రంగవల్లులు

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు -ఆకట్టుకున్న మహిళల రంగవల్లులు -బహుమతులను ప్రధానం చేసిన సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్**

**మహాముత్తారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయతీలో స్వచ్ఛ హీ సేవా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మహిళలతో రంగవల్లులు వేయించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు హజరై పాల్గొన్నారు. మొదటి బహుమతి రాపర్తి తేజస్వీ, ద్వితీయ బహుమతి బోనాల సమత, తృతీయ బహుమతి కీర్తి పావనిలకు సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ అందజేశారు. ఈకార్యక్రమంలో



పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, విఓఏ పెండ్యాల పుష్పలత, విఓ అధ్యక్షురాలు తాళ్లపెల్లి రజిత, ప్రధానోపాధ్యాయులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి..

**-మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**-ఆదర్శనగర్ గణపతిని దర్శించిన శ్రీధర్‌బాబు**



**కాటారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కోరుకున్నట్లు ప్రకటించారు. కాటారం మండలకేంద్రంలోని గణపతి నవరాత్రుల్లో భాగంగా బుధవారం ఆదర్శనగర్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణపతిని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దర్శించుకున్నారు. పాడిపంటలు పండి, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని గణపతి దేవున్ని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, మాజీ జడ్పీటీసీ అంగోతు సుగుణ, ఆదర్శనగర్ అధ్యక్షులు ఆత్మకూరి కుమార్, బొమ్మ మల్లారెడ్డి, దాసరి గట్టయ్య, బండం బాపురెడ్డి, నగునూరి రవి, ఎడ్ల సతీష్, తిరుపతి రెడ్డితో పాటు మహిళలు పాల్గొన్నారు.

## బిజేపి మల్హార్ మండల అధ్యక్షునిగా ప్రభాకర్

**మల్హార్‌రావు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

బిజేపి పార్టీ మల్హార్‌రావు మండల నూతన అధ్యక్షునిగా మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన ముడుతనపల్లి ప్రభాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లుగా జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేంధర్, బిజేపి మంథని ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి తెలిపారు. బుధవారం అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకుని నియామక పత్రాలను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



చంద్రుపట్ల సునీల్ రెడ్డి అందజేసినట్లుగా తెలిపారు. మండల అధ్యక్షునిగా ముడితనపల్లి ప్రభాకర్, మండల ప్రధాన కార్ధయర్శులుగా గీట్ల శ్రీనివాస రెడ్డి, లౌడియ శ్రీనివాస్, సబవత్ నాగరాజు, మండల ఉపాధ్యక్షులుగా ఇండ్ల అశోక్, రాగం సతీష్, నేరుడు కొమ్మ సుగుణాకర్ రావు, సోషల్ మీడియా ఇంచార్జ్‌గా లింగన్నపేట అశోక్, కార్యదర్శిగా దడిగొప్పుల రాజు, ఉట్నూరి శ్రావణ్‌లకు నియామక పత్రాలను అందించారు. ఈసందర్భంగా పలువురు బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు ఓబిసీ మోర్చా మండల అధ్యక్షులు గంగాధరి సమ్మయ్య గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు నిషాన్ పాషా, బిజేవైఎం అధ్యక్షులు నూకల మహేందర్, బూత్ అధ్యక్షులు తోకల గణేష్, రాగం విజయ్ కుమార్, అంగజాల సంజీవ్, జంగ నారాయణ, తాటికొండ లింగయ్య, విష్ణు, మల్లెవేణి రమేష్, వేముల శేషు, సంపత్, పులిగంటి స్వామి, రావుల శ్రీనివాస్, చందు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లు ఆమోదం తెలిపిన ఘనత బిజేపిది

**-ప్రధాని మోడీకి పట్టం కట్టాల్సిన సమయం ఆసన్నమైంది -మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ రెడ్డి -ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం**

**కాటారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

భారతదేశం మహిళా లోకానికి రాజకీయ గౌరవ ప్రస్థానం కల్పిస్తూ మహిళా బిల్లును ఆమోదింపజేసిన దేశ ప్రధానికి భారతీయ వనితలు పట్టం కట్టాల్సిన సమయం ఆసన్నమైందని, మహిళా బిల్లు ఆమోదం తెలిపిన ఘనత చారిత్రత్మక నిర్ణయం బిజేపి కేంద్ర ప్రభుత్వందే అని మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, చింతకాని ఎంపిటీసీ ఉడుముల విజయ రెడ్డి అన్నారు. బుధవారం కాటారం మండలంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం విజయ రెడ్డి మాట్లాడారు. మహిళల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఏడు దశాబ్దాల రాజకీయ చరిత్రలో ఏప్రభుత్వం చేయలేని మహిళా బిల్లును బిజేపి అమలు చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ రాజకీయ లబ్ధికోసం, ఓట్ల రాజకీయం కోసం మాత్రమే వాడుకుంటున్నారనని, బిజేపి



ప్రభుత్వం మాత్రమే రాజకీయ సుస్థిర స్థానాన్ని కల్పించిందని అన్నారు. మహిళలు రాజకీయంగా ఎదిగినప్పుడే ఇంటి నుండి మొదలు దేశం వరకు అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో బిజేపి మహిళా మోర్చా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## జనసేన మండల అధ్యక్షునిగా జనగామ పవన్

**కాటారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**



తెలంగాణలో జనసేన పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లే సదుద్దేశ్య ంతో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కాటారం మండలంలోని మద్దులపల్లికి చెందిన జనగామ పవన్‌ను మండల అధ్యక్షునిగా నియమించినట్లు మంథని నియోజకవర్గ ఇంచార్జ్ మాయ రమేష్ తెలిపారు. ఈసందర్భంగా వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ నేమూరి శంకర్ గౌడ్, మంథని నియోజకవర్గ ఇంచార్జ్ మాయ రమేష్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాటారం మండలంలో జనసేన పార్టీని బలోపేతం చేయడానికి తమవంతుగా కృషి చేస్తానని తెలిపారు.

## గణపతి పూజలో పాల్గొన్న ప్యాక్స్ ఛైర్మన్ సోమ శాంతకుమార్

**-గణేషునికి లడ్డు ప్రసాదం అందజేత**



**మహాముత్తారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలోని పీకుడుపల్లెలో గణపతి విగ్రహ దాతలైన మహాముత్తారం పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంతకుమార్-లక్ష్మీ, నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఉమ్మల్ల అంజయ్య-లత(రత్నాకర్)లు గణపతి కమిటీ పిలుపు మేరకు వినాయకుని పూజలో పాల్గొని స్వామివారికీ లడ్డు ప్రసాదాన్ని సమర్పించారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు తుడి పుల్లారెడ్డి, బిఆర్‌ఎస్ యువ నాయకులు లక్కిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు హట్కర్ పూల్‌సింగ్, హనుమాన్ టెంపుల్ ఛైర్మన్ గంట దేవేందర్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ గోపాల్-సుజాత, వినాయక కమిటీ అధ్యక్షులు హట్కర్ కిషన్, హట్కర్ శేఖర్, హట్కర్ రవీందర్, హట్కర్ జవహర్‌లాల్, హట్కర్ చత్తర్ సింగ్, వాంకుడోత్ హన్మంత్, వి.చోక్ల, వి.శ్రీను, బి.రాజు, బి.రవి, హెచ్ రాజు, హెచ్ మోతీలాల్, హెచ్. హరిసింగ్, బి.రాజబాపు, పి.కుమార్, జి.సురేష్, కె.స్వామి, హెచ్ ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతునికి కుటుంబానికి నిత్యావసరాలు అందజేత



**కాటారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలోని పంకెన గ్రామానికి చెందిన ఏర లచ్చయ్య మరణించగా పంకెన బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి బియ్యం, నిత్యావసర సరుకులను బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి బుధవారం అందజేశారు. వారివెంట వార్డు సభ్యులు మేకల రాజక్క, ఎరిని సుధాకర్, జనగామ సమ్మిరెడ్డి, సీనీయర్ నాయకులు కలుగురి దుర్గయ్య, మోతె గట్టయ్య, మండల యువజన నాయకులు సత్యనారాయణ ఉన్నారు.

## నేడు ఎస్‌జిఎఫ్ఐ మండల స్థాయి సమావేశం

**మహాముత్తారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

నేడు మహాముత్తారం మండల స్థాయి 67వ ఎస్‌జిఎఫ్ఐ క్రీడాపోటీలు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి దేవా నాయక్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. అండర్-14, అండర్-17 సంవత్సరాల విద్యార్థినీ, విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్రీడల్లో పాల్గొనే బాలబాలికలు పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాన్ని వెంట తీసుకొని రావాలని తెలిపారు. మండల కన్వీనర్ ఎం.భానుప్రకాష్‌కు నేడు ఉదయం 9గంటల లోపు పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో మహాముత్తారం జోన్ సెక్రటరీ జి.విజయలక్ష్మీ, పీడి జితేందర్, వ్యాయమ ఉపాధ్యాయురాలు బి.భారతి తదితరులు పాల్గొన్నారు.

## కోవర్టు వ్యవహర శైలి మార్చుకోవాలి..



**మహాముత్తారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలకేంద్రంలో బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. చల్ల నారాయణ రెడ్డి బూదందాల గురించి, అతని వ్యవహర శైలీపై మాట్లాడినట్లు తెలిపారు. ఈసమావేశంలో మహాముత్తారం మండల అధికార ప్రతినిధి బోడ బాలాజీ నాయక్, బిఆర్‌ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు అంబాల రాజబాబు, ఎస్సీసెల మండల అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు కొంతకాని లక్ష్మయ్య, వావిళ్ల చంద్రయ్య, రైతు కమిటీ మండల అధ్యక్షుడు జాడీ రాజయ్య, మండల నాయకులు బూతం మధూకర్, పంగ సంపత్, దాసరి జంగు, వావిళ్ల నరేష్, చెన్నూరి పోశయ్య, కలుగూరి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెస్‌కార్డు రెన్యువల్‌కు అవకాశం కల్పించాలి

- విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో కేయూ వీసీ బిల్డింగ్ ముందు ధర్నా - వీసీ చాంబర్‌లోకి చొచ్చుకెళ్లేందుకు యత్నించిన విద్యార్థులు - అడ్డుకున్న పోలీసులు



ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :

కేయూలో హాస్టల్ విద్యార్థుల పాత బకాయిలు పూర్తిగా చెల్లిస్తేనే సెకండ్ ఇయర్ మెస్‌కార్డు రెన్యువల్‌కు అవకాశం కల్పిస్తామని యూనివర్శిటీ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ పీడీఎస్‌యు కెయూ జేఏసీ, బీసీ విద్యార్థిసంఘం ఆధ్వర్యంలో హాస్టల్ ఆఫీసు నుంచి విద్యార్థులు ర్యాలీ నిర్వహించి వీసీ బిల్డింగ్ ముందు గంటసేపు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వీసీ చాంబర్‌లోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకోవడంతో యూనివర్శిటీ అధికారులు యూనివర్శిటీ కంట్రోలర్ ప్రొ.పి.మల్లారెడ్డి, కేయూ ప్రిన్సిపల్ ప్రొ.బి. సురేష్‌లాల్, హాస్టల్ డైరెక్టర్ ప్రొ.వై.వెంకయ్య, ప్రొ.చారి, జాయింట్ డైరెక్టర్ సుచిత్రపాల్ తదితరులు విద్యార్థి సంఘాల నాయకులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని హాస్టల్ డైరెక్టర్ ప్రొ.వై.వెంకయ్యకు విద్యార్థిసంఘాల నాయకులు అందచేశారు. ఈసందర్భంగా పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, కేయూ జేఏసీ నాయకులు జగన్ వేణు, బీసీ విద్యార్థిసంఘం కేయూ అధ్యక్షులు సుదగాని మధుగౌడ్ మాట్లాడుతూ కేయూలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ముస్లిం మైనార్టీ పేద విద్యార్థులను హాస్టల్ డిపాజిట్ల పేరిట తీవ్రంగా దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గత సంవత్సరం హాస్టల్ డిపాజిట్లు ఓసీ రెగ్యులర్ కోర్సుల విద్యార్థులకు 6060, సెల్ ఫెనాన్స్ కోర్సుల వారికి 6560 రూపాయలు ఉంటే 12,500రూపాయలకు పెంచారని, గత సంవత్సరం బీసీ విద్యార్థులకు రెగ్యులర్ కోర్సు చేసేవారికి 5060సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు చదివే వారికి 6060రూపాయలు ఉంటే ఇప్పుడు 12వేల రూపాయలకు పెంచారని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకురెగ్యులర్ కోర్సులు చేసే వారికి 3060, సెల్ఫైనాన్స్ కోర్సులు చదివే వారికి 3560రూపాయలు ఉంటే ప్రస్తుతం 8,500 పెంచారని, వికలాంగ విద్యార్థులకు 1060నుంచి 6వేల రూపాయలకు పెంచారని, రీసెర్చ్ స్కాలర్స్‌కు రూ.5వేల నుంచి రూ.10వేలకు పెంచి పేద విద్యార్థులపై మోయలేని ఫీజుల భారాన్ని మోపుతున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత యూనివర్శిటీ అధికారులు స్పందించి మెస్ డిపాజిట్ల పేరుతో పెంచిన ఫీజులను తక్షణమే ఉపసంహరించుకోవాలని, పాత బకాయిలతో సంబంధం లేకుండా సీనియర్ సెకండియర్ విద్యార్థులకు మెస్ కార్డు రెన్యువల్‌కు అవకాశం కల్పించాలని, యూనివర్శిటీ విద్యార్థుల మెస్ బకాయిలన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం భరించాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు కేయూ నాయకులు అశోక్, విద్యార్థులు సలీం, మహేష్, అనిల్, వంశీ,ఎం.రాము, సాయికృష్ణ, సురేష్ పాల్గొన్నారు.

# ఖాళీ అవుతున్న ప్రతిపక్షపార్టీలు

- అభివృద్ధికి పట్టం కడుతున్న ప్రజలు

- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నల్లబెల్లి, సప్టెంబరు 20 ప్రభాతవార్త :

రాష్ట్రం అన్నివిధాల అభివృద్ధి చెందాలంటే కేవలం సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని గుర్తించి మరోమారు అభివృద్ధికి ప్రజలు పట్టం కడుతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామానికిచెందిన భూపతి తిరుపతమ్మ రాజుతోపాటు గణేష్‌నగర్ మురళి నగర్ రేగుల గడ్డ తండాల నుంచి కాంగ్రెస్ పార్టీ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమెక్రసీ పార్టీనుంచి సుమారు 40కుటుంబాలు కన్నారావుపేట గ్రామానికిచెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుసుమారు పది కుటుంబాలు ఎమ్మెల్యే పెద్దిసమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో బుధవారం చేరారు. వీరికి కండువా కప్పిన పెద్ది మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్నిచోట్ల ప్రతిపక్ష పార్టీలు ఖాళీ అవుతున్నాయని తెలిపారు. ప్రతిపక్షం ప్రభుత్వ పక్షం మొత్తం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గమనించిన ప్రజలు ఆయా పార్టీలను వీడి కేసీఆర్ పరిపాలనను ఆశీర్వదిస్తున్నారని ఆయన గుర్తుచేశారు. ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడం తన బాద్యత అని ఆయన హామీ ఇచ్చారు. గత పాలకులు ఏనాడు చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రస్తుతం ఈ తొమ్మిదేళ్లలోజరిగాయని, ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందయాని, ప్రజలు గమనించినట్లు తెలిపారు. అనంతరం పార్టీలో చేరిన పెద్దవీరస్వామి, వేముల వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వాసం కన్నయ్య, భిక్షపతి, విష్ణు,రాజు, ధరావత్ రాజన్న, ఎండి.పాషా, మాచర్లరాజు, పల్నాటి వేణు, దిలీప్, రాజనంద, బాబు కసిడి రమేష్ తదితరులకు పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఉడుగుల ప్రవీన్‌గౌడ్, సర్పంచ్ తంగెళ్ల నిర్మల రవీందర్‌రెడ్డి, నాయకులు బొమ్మిడి మనోహర్‌రెడ్డి, కుమారస్వామి, మామిడిశెట్టిరవి, కృష్ణారెడ్డి, రాజుగౌడ్ పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా భారీ బైక్ ర్యాలీ



గోవిందరావుపేట ప్రభాతవార్త:

గోవిందరావుపేట మండల కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా మండల కేంద్రంలో భారీగా బైక్‌పై ర్యాలీ నిర్వహించారు. గోవిందరావుపేట మండలం ఉన్న 18 గ్రామపంచాయతీల ప్రజలను, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రజాసంఘాల వారు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకించే వివిధ పార్టీల నాయకులు పాల్గొని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేస్తూ సుమారు 300 మోటర్ సైకిళ్లతో 163వ జాతీయ రహదారి మచ్చాపురం నుండి పసర గుండ్ల వాగు బ్రిడ్జి వరకు జై బాబు, జైజై బాబు నినాదాలు చేస్తూ భారీగా బైకులపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టీడీపీ రాష్ట్ర నాయకులు యానాల అనంతరెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్రాలో ఈసారి అసెంబ్లీ ఎన్నికలలో టీడీపీ ప్రభుత్వం వసున్తందని, సైకో ప్రభుత్వం పోవాలని, ఆంధ్రాలో జగన్మోహన్ రెడ్డికి ప్రజలందరూ బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం గోవిందరావుపేట మండల అధ్యక్షుడు మాచినేని సాంబశివరావు, తలసిల ప్రసాదరావు, సూరపనేని సురేశ్, గూడూరు శ్రీనివాసరావు, ముvvరామారావు, భానుప్రకాష్, గూడవల్లి ప్రకాష్, కొత్తూరు వెంకటరామయ్య, సత్యనారాయణ, కాట్రగడ్డ సుధీర్ కుమార్, యార్లగడ్డ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.




## అర్థశాస్త్రస విభాగ పరిశోధకుడు సిల్వర్ దేవన్నకు డాక్టరేట్



ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 20 ప్రభాతవార్త :

కేయూ అర్థశాస్త్ర విభాగ పరిశోధకుడు సిల్వర్ దేవన్నకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ సిల్వర్ దేవన్న సోషియో ఎకనామిక్ అండ్ హెల్త్ డెవలప్‌మెంట్ ఆఫ్ ప్రిమిటివ్ ట్రైబ్స్, ఎస్టడీ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై విభాగ ఆచార్యులు ఆచార్య బి.సురేష్‌లాల్ పర్యవేక్షణలో పూర్తి చేశారు. పూసాయి గ్రామం, జైనథ్ మండలం, ఆదిలాబాద్ జిల్లాకు చెందిన డాక్టర్ సిల్వర్ దేవన్నను పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల,ప్రభాతవార్త

రైతు సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధే య్యమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.బుధవార పరకాల నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారకార్యక్రమం మార్కెట్ యార్డులో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరై మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు వ్యవసాయ రాబడులు పెరిగాయని అన్నారు.రైతుల సమస్యలను నిష్పాతంగా ఎప్పటికప్పుడు రైతులను ఆదుకోవాలని కోరారు.రాష్ట్రంలో విస్తృత సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చలని ప్రజలను కోరారు.కాంగ్రెస్,బిజెపి నాయకులు చేస్తున్న అసత్య ప్రచారం పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మూడో సారి సీఎంగా కేసీఆర్‌ను గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీపీలు,జడ్పీటీసీలు,పిఏసిఎస్ చైర్మన్లు,పరకాల మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ బత్తినిరాజు కుమారుడిని పరామర్శించిన ఎమ్మెల్యే సీతక్క



తాడ్వాయి, ప్రభాతవార్త :

బుధవారం తాడ్వాయి మండల మేడారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి బత్తిని రాజుకుమారుడు అనారోగ్యం కారణంగా గత కొన్ని రోజులు క్రితం హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స తీసుకోని ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సీతక్క వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్, ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్శవడ్ల వెంకన్న, కన్నాయిగూడెం జెడ్పీటీసి గాంధీ, తాడ్వాయి మండల అధ్యక్షులు బోల్లు దేవేందర్ ముదరాజ్, గౌరవ అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునిల్ దొర, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న, జిల్లా సీనియర్ నాయకులు, మండల నాయకులు, సర్పంచులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో వెంటనే ప్రవేశపెట్టాలి

### దళిత రత్న కల్లేపల్లి ప్రణయ్‌దీప్ మాదిగ



**నర్సంపేట సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో వెంటనే ప్రవేశపెట్టాలని దళిత రత్న కల్లేపల్లి ప్రణయ్‌దీప్ మాదిగ అన్నారు. నర్సంపేట పట్టణం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు ఎం.ఎస్.పి నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జి దళిత రత్న కల్లేపల్లి ప్రణయ్‌దీప్ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈనెల 18వ తారీఖు నుండి 22 తారీకు వరకు జరుగు అత్యవసర పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం మాదిగ, మాదిగ ఉపకులాలను మోసం చేసిన దళిత ద్రోహిగా మాదిగ, ప్రధాన శత్రువుగా చూడాల్సి ఉంటుందని ప్రధాన ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తమ వంతు బాధ్యతగా బిజెపి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించ వలసిన నైతిక బాధ్యత కూడా కాంగ్రెస్ పార్టీపై ఉందని అన్నారు. బిజెపి పై ఒత్తిడి తీసుకువచ్చి ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్లమెంటులో మాట్లాడకుంటే కాంగ్రెస్ పార్టీ కూడా ఎస్సీ మాదిగ ఉపకులాలను మోసం చేసిన పార్టీగా గుర్తించాల్సి ఉంటుందని హెచ్చిరించారు. ఈ దీక్ష శిబింరంలో ఎం ఎస్ పి నర్సంపేట నియోజకవర్గం కొ ఇన్యార్జి తడుగుల విజయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాదాసి బాబు మాదిగ, మునిగే యాకుబ్, గోర్రె అనిల్ మాదిగ, గుండేటి వీరేష్ మాదిగ, చాతల రాజేష్, చిలుక నాగేష్, చిలుక సాంబయ్య, ధారవి, సౌరపు రాజు మాసు రాజు, ఎర్రోళ్ల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

### మహిళా రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మక నిర్ణయం

### జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మహాలక్ష్మీ



**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** బీజేపీ మండల మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి బుధవారం పాలాభిషేకం నిర్వహి ంచారు. మండల కేంద్రంలో మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పలక గంగ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ఈక మహాలక్ష్మీ హాజరై మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అమలు కానీ మహిళా రిజర్వేషన్ బిల్లు భారతీయ జనతాపార్టీ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మహిళలకు పెద్ద పీఠ వేసినందుకు మహిళలందరూ ప్రధాని నరేంద్ర మోడీకి రుణ పడి ఉంటామని అన్నారు. ఇది చరిత్రలో స్థిత స్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. మహిళలందరూ గ్రామ గ్రామాన మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతా భావం తెలియజేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి బాసాని సుగుణ, ఏటూం 'నాగారం మహిళా మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కంకణాల నిర్మల, మండల ఉపా ధ్యక్షురాలు హేమలత మండల కార్యదర్శి రజని, ఏటూర్‌నాగారం బీజేపీ మండల అధ్యక్షులు గండేపల్లి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు వావిలాల జనార్ధన్, ఓబీసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం సత్యం, మండల ప్రధాన కార్యదర్శి హరిబాబు, యువమోర్చ మండల అధ్యక్షులు వినుకొళ్ల చక్రవర్తి, గద్దల ప్రణయ్, శ్రీనివాస్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఉపకులాలను ప్రభుత్వం ఆదుకోవాలి

### చిందు హక్కుల పోరాట సమితి

### రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం వెంకటేశ్వర్లు



**ములుగు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** ఎస్సీ ఉపకులాలను ప్రభుత్వం ఆదుకోవాలని చిందు హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లాలోని వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట లో బుధవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ సంక్షేమ సామాజిక రంగాల్లో అత్యంత వెనుకబడిన కులాలుగా చిందు, డెక్కలి, మాస్టన్, బేడా బుడగ జంగం, మోచి, గుర్రపు, మిత్తులు అయర్, నేతకాని, పాకీ, బైండ్ల, రెల్లి, దొమ్మరి మొదలగు ఎస్సీ ఉపకులాలు దుర్బరమైన జీవితాలను అను భవిస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం దళితులను అభివృద్ధి చేయడానికి దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టింది. కానీ 30 లక్షల జనాభా కలిగిన 57 ఉపకులాల కనీసం ఒక్క శాతం కూడా లబ్ది చేకూరలేదని ఆవేదన చెందారు. ఈ ఉపకులాలు ఎలాంటి ఆర్థిక ఉపాధి వనరులు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 76 సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో రాజ్యాగం ప్రసాదించిన ఫలాలు ఈ ఉపకులాలకు అందడంలేదని తెలిపారు. సామాజిక న్యాయం చేయవలసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓట్లు సీట్లు వారి జనాభాను చూసుకొని ముందుకెళుతున్నాయి తప్పా గుర్తించడం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశంలో ఎస్సీల వర్గీకరణ అన్ని పార్టీలు సహకారం అందించి ఆమోదం తెలిపి చట్టం చేసి ఉపకులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు ఉపకులాలకు రాజకీయ అవకాశాలు, నామినేటెడ్ పదవులు కలి ్పంచాలని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీహరి, నరహరి, సింహాద్రి, శ్రీధర్, వెంకటయ్య, చిరంజీవి, రాజ సుందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ఆరోగ్య సేవలపై సర్వే

### -సర్వే చేసిన కౌన్సిల్ ఫర్ సోషల్ డెవలప్మెంట్ అధ్యాయన బృందం



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:** ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, ఆకుల వారి ఘన్ పూర్, చెన్నబోయినపల్లి, తాడ్వాయి, కర్లపల్లిని కౌన్సిల్ ఫర్ సోషల్ డెవలప్మెంట్ అధ్యాయన బృందం ఆశ్రమ పాఠశాల విద్యా ర్థుల ఆరోగ్య సేవలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు కేసిన అధ్యాయన బృందం సభ్యులు సుందర్ రాజ్, శ్రీనివాస్ రెడ్డి పాఠ శాలలను సర్వే చేశారు. ప్రభుత్వం కల్పించిన ఆరోగ్య వసతులు, సౌకార్యలపై ఆరా తీశారు. విద్యార్థులకు ఎప్పటి కప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, తగిన ఆరోగ్య సలహాలు, వైద్యం అంఇంచడం జరుగుతున్నది, లేనిది స్థానిక పాఠశాలల హెచ్‌ఎంలు, ఏఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు. అందు బాటులో ఉన్న పిహెచ్‌సి వైద్యులు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారా లేదా అని ప్రదానోపాధ్యాయులు కల్తీ శ్రీనివాస్‌ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ, ఏసీఎంఓ రవిందర్, ఏఏసీఎంఓ వాగ్య, ఏఎన్ఎంలు, డిప్యూటీ వార్డెన్‌లు, స్పోర్ట్స్ ఆఫీసర్ యాలం ఆదినారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

# మహిళా సాధికారిత బిల్లు అమలు చారిత్రాత్మిక విజయం

### నర్సంపేట మహిళా మోర్చా చిలువేరు రజిని భారతి



**నర్సంపేట సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** పార్లమెంట్ చట్టసభల్లో మహిళలకు సముచిత 33శాతం రిజర్వేషన్ కల్పించడం దేశ ప్రధాని చారిత్రాత్మిక విజయమని నర్సంపేట మహిళా మోర్చా చిలువేరు రజని భారతి అన్నారు. పార్లమెంట్ లో మహిళా బిల్లును అమలు చేసిన సందర్భంగా బుధవారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో మహిళా కార్యకర్తలతో కలసి దేశ ప్రధాని దేశాల రథసారధి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి మహిళ సాధికారతకు కట్టుబడి ఉందని దేశ నిర్మాణంలో వారిదే కీలకపాత్ర అని అన్నారు. నారీశక్తి బిల్లును చట్టం చేయడానికి బిజెపి సహసోపేత నిర్ణయం తీసుకుందాని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు నారీశక్తి వందన్‌గా పేరు పెట్టినట్టుగా మోడీ ప్రకటించడం గర్వకారణం అన్నారు. మహిళల భాగస్వామ్యంతో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తామని నరేంద్రమోది చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాడని ప్రధానికి ప్రత్యేక అభినందనలు తెలుపారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో రాష్ట్రాల్లో గెలిపించే బాధ్యత నారీలోకం తీసుకోవాల్సి న గురుతర బాధ్యత తమ బుజాలపై వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోమటి సరోజన, సుంకరనేని జానకి, వాజిన పెళ్లి శారద, సూత్రపు సునీత, బోచ్చు భారతి, బోచ్చు మౌనిక, నవీన్ల సూరమ్మ, కొల్కనూరి ప్రసన్న, మంథోజు సరోజన, గద్ద సరోజన, తాజేటి అనసూయ బిజెపి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామ వార్డుల్లో విగ్నేశ్వరుని ముడవ రోజు పూజలు



**నర్సంపేట సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** వినాయక చవిత సందర్భంగా నగర పట్టణంలోని పదవ వార్డు పోచమ్మ ఆలయంలో నిలిపి కొలుస్తున్న విగ్నేశ్వరుని పూజలు ముడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా బుధవారం పుజా కార్యక్రమం వైభవంగా శ్రీమాన్ శ్రీ నిశాంత్ శర్మ అయ్యగారు ప్రత్యేక పూజలు నిర్వహించగా వార్డులోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సభ్యులు నాగిశెట్టి పద్మ ప్రసాద్. పోచమ్మ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ములుగు బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు



**○కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి వలసలు ○ములుగు ఎంపీపీ ఆధ్వర్యంలో 100 మంది చేరిక ○గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ○బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు**

**ములుగు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** ములుగు బిఆర్ఎస్ లోకి ఇతర పార్టీల నుండి భారీగా వలసలు కొనసాగుతున్నాయి. ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ ఆధ్వర్యంలో ములుగు పట్టణానికి చెందిన సుమారు 100 మంది బిజెపి, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు బుధవారం బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ సిఎం కేసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధిని పట్టించుకోకపోయినా, సిఎం కేసిఆర్ ములుగు జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. వీలైనంత త్వరలోనే మల్లంపల్లి మండలం ప్రకటిస్తారని, ములుగును జిల్లాగా ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలతో సమీకృత కలెక్టరేట్ భవనం, మెడికల్ యూనివర్శిటీ, మెడికల్ హబ్, ఆర్టీఓ కార్యాలయం ఏర్పాటు చేశారని అన్నారు. ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ మాట్లాడుతూ కేసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు. కేసిఆర్ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరుతున్నారని, ఇంకా కొంత మంది చేరెందుకు సిద్ధంగా ఉన్నారని ఆమె వివరించారు. పార్టీలో చేరిన వారిలో కందికొండ కుమార్, బోద అంజిత్ కుమార్, మేడిపల్లి శ్రీకాంత్, ఎర్ర రఘు, సంపత్, అంబటి రంజిత్, ఉల్లేరావు వెంకటేష్, సుకిడి ఐలయ్య, సూతమర్ల శ్రావణ్, కుడుముల రాము, ప్రవీణ్, కొత్తకొ ఒండ రవి, నిఖిల్, రాజేష్, శీలం భాస్కర్, కందికుంట్ల కుమార్, బీరం కిరణ్, ఎల్లబోయిన రాజు, బానోతు సాయితేజ, మామిడి మహేష్, కొత్తకొ ఒండ రాజన్న, బోయిని గోపి, మద్దెల రవితేజ, ముకులోతు రమేష్, సకినిపెల్లి సంపత్, రాజోజు లక్ష్మీచారి, శీలమంతుల నరసింహచారి, కనకం లింగమూర్తి, చింత గణేష్, సుమంత్, బానోతు స్వామి, మెట్లపల్లి రమేష్, కురిమిళ్ల రాజేందర్, బాలాజీ హేమంత్, కోడూరి నాగరాజు, కొ ఒడరాజు సత్యం చారి, ఆజాద్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, నాయకులు చెన్న విజయ్, మల్క రమేష్, ఎంపీటీసీలు లాలూ, సత్యనారాయణ, గొర్రె సమ్మయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు భూక్యా పాప పవన్, యాకుబ్, రూప్ సింగ్, కోగిల మహేష్, బికని సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**వెంకటాపూర్ ఎంపీడీఓ శ్రీనివాస్**

**గ్రామసర్పంచ్ మేడబోయిన అశోక్**



**వెంకటాపూర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు తమ ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా 6వ రోజు వెంకటాపూర్ హైస్కూల్, ప్రైమరీ స్కూల్ ఆవరణలో గ్రామ పంచాయతీ సిబ్బంది పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ సర్పంచ్ మేడబోయిన అశోక్, ఎంపీఓ శ్రీనివాస్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంపై మండల్ పరిషత్ ఆఫీసర్ శ్రీనివాస్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఈ నెల 15 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులు దరిచేరవని అన్నారు. వానాకాలంలో దోమలు, ఈగలు ఎక్కువై సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని తెలిపారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, పెండ్యాల సత్రేద్రం, పంచాయతీ కార్యదర్శి దామోదర్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామపంచాయతీ సిబ బ్బంది పాల్గొనగా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం ప్రతిజ్ఞ చేయించారు.

# వంట కార్మికుల వేతనాలు చెల్లించాలి



**రాష్ట్ర ప్రధానకార్యదర్శి జంపాల రవీందర్**

**ములుగు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో డీఈఓ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన కార్మికులు బుధవారం నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాటా ్లడుతూ వంట కార్మికుల పెండింగ్ బిల్లులు, పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజనం కార్మికులకు నియామక పత్రాలు, గుర్తింపు కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు. మెనూలో రాగిజావ చేర్చడం, భవిష్యత్తులో సిఎం విద్యార్థులకు అల్పాహారం అందిస్తామని ప్రకటించారు, ప్రతి విద్యార్థికి రూ. 25 లు చెల్లించాలని తెలిపారు. వంట సరుకులు ప్రభుత్వమే సరఫరా చేస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది మండలాల వంట కార్మికులు పాల్గొన్నారు. ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బండి నర్సయ్య, సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సామల రమ, గున్నాల రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

# సీతారాంపురంలో వైద్య శిబిరం




**వెంకటాపురం(నూగూరు), సెప్టెంబర్20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సీతారాంపురంలో కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ అద్వర్యంలో భుధవారం నాడు వైద్యశిబిరం ఏర్పాటు చేశారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైద్యాధికారి భవ్యశ్రీ హాజరైయ్యారు ఈసందర్భంగా అమె మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల ద్వారా మారుమూల గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి వారికి అవసరమైన మందులను అందచేయడం శుభపరిణామం అని ఇటువంటి కార్యక్రమాలలో ఇచ్చిన వాటిని వినియోగించుకోని గ్రామస్తులు సీజనల్‌గా వచ్చే వ్యాదుల నుండి రక్షణ పోందవచ్చు అన్నారు. అలాగే ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టడంతో పాటు రోగాల బారినుండి తప్పించుకోవచ్చు అన్నారు వైద్యశిబిరంలో అందించిన మందులు ఎలా ఉపయోగించాలో గ్రామస్తులకి వివరించారు. ఈవైద్యశిబిరం ద్వార వంద మందికి మెడికల్ కిట్లను గ్రామస్తులకి అందజేశారు ఈకార్యక్రమంలో వైద్యధికారి వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ లక్ష్మీ, కాఫేడ్ డైరెక్టర్ లుర్దు రాజు, మండల సమన్వయ కర్త హనుమంతు, కావేష్, ప్రశాంత్, నరేష్, ఇందిర, పద్మ, ఉషా, రమాదేవి, బాస్కర్, ప్రసాద్, సుజల తదితరులు పాల్గోన్నారు.




## బరిగలపల్లిలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

**విద్యార్థులకు క్విజ్ పోటీలు**

**బహుమతులు ఇచ్చిన సర్పంచ్**



**ములుగు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని బరిగలపల్లి గ్రామంలో సర్పంచ్ గరిగె లత నర్సింగరావు ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛతా హీ సేవా కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాటా ్లడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యాన్ని కాపా డుకోవాలని సూచించారు. గ్రామం, మండలం, జిల్లా, రాష్ట్రం, దేశం స్వచ్ భారత్ కల సాకారమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహ చర ఉపాధ్యాయులు పోరిక రతన్ సింగ్, మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి దీకొండ అనిల్, గ్రామస్తులు, సిబ బ్బంది రాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పాలంపేటలో ఎస్‌జిఎఫ్ గేమ్స్ ప్రారంభం

**విద్యార్థులు క్రీడా నైపుణ్యాలను పెంచుకోవాలి**

**పాలంపేట గ్రామసర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్**



**వెంకటాపూర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల 17 సంవత్సరాల లోపు బాల బాలికలకు పాలంపేట ఉన్నత పాఠశాలలో హెచ్.ఎం ప్రభాకర్ ఆధ్వర్యంలో 67వ ఎస్‌జిఎఫ్ గేమ్స్ నిర్వహించారు. ఈ క్రీడలను స్థానిక సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్ ప్రారంభించి, మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ క్రీడల్లో వివిధ పాఠశాలల నుండి 215 మంది విద్యార్థులు పాల్గొనగా 96 మంది క్రీడాకారులను ఏటూరునాగారంలో జరిగే జిల్లా స్థాయికి ఎంపికచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బల్గూరి వేణు, వ్యాయామ ఉపాధ్యాయులు శరత్ రెడ్డి, జగదీష్, లవణిక, నాగేందర్, సుజాత, కుమార్, ఉపాధ్యాయులు అనిత, అనిల్ కుమార్, కొండ్ల క్రిష్ణమూర్తి, సాంబయ్య, ధరం సింగ్ పాల్గొన్నారు.

# మేదరి కులస్థులు అన్ని రంగాల్లో రాణించాలి..

## ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మేదరులకు ప్రాధాన్యత కల్పించాలి

## మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు గైని రమేష్, ప్రధాన కార్యదర్శి పెద్ది పృథ్వీ

## జిల్లాలో ఘనంగా ప్రపంచ వెదురు బొంగుల దినోత్సవం

**భూపాలపల్లి, ప్రభాతవార్త:**

మేదరి కులస్థులు అన్ని రంగాల్లో రాణించాలంటే ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మేదరి కులస్థులకు అధిక ప్రాధాన్యత కల్పించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు గైని రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది పృధ్వీలు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం జిల్లా కేంద్రంలో ప్రపంచ వెదురు బొంగుల దినోత్సవ వేడుకలను, మేదరి కులస్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మేదరి సంఘం భూపాలపల్లి మండల అధ్యక్షుడు గైని చంద్రశేఖర్ అధ్యక్షతన జిల్లాలోని మేదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మేదరులు ఐక్యతతో ఉండి హక్కుల సాధనకు పాటుపడాలని అన్నారు. అందుకుగాను అన్ని మండలాల నాయకత్వం సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. ఈప్రాంతంలో వెదురు కులవృత్తిపై ఆధారపడి జీవించే వారు చాలా మంది ఉన్నారని, వారి జీవితాలు దుర్భర స్థితిలో ఉన్నాయని తెలిపారు. వారిని ప్రభుత్వం గుర్తించి చేయూతనివ్వాలని కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులకు అందించిన రూ.లక్ష సాయంలో మేదరి కులస్థులకు జిల్లాలో అధిక ప్రాధన్యత ఇవ్వలేదని, రానున్న జాబితాలో అసలు లబ్దిదారులను గుర్తించి నిరుపేద మేదరి కులస్థులకు మంజూరు కల్పిస్తే వారు ఆర్థికంగా ఎదుగుతారని అన్నారు. అదేవిధంగా జిల్లాలో ఎంతోమంది మేదరులు ఇండ్లు లేని వారు ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ పథకంలో ఇండ్లులేని వారిని గుర్తించి వారికి మొదటి విడతలోనే ఖచ్చితంగా గృహలక్ష్మీ ద్వారా ఇండ్లు మంజూరయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. అటవీశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని సమీప అడవుల్లో వెదురును అధికంగా పెంచేలా ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారికి వెదురు ముడిసరుకు లభ్యం కాక ఇతర రాష్ట్రాల నుండి అధిక వ్యయంతో వెచ్చించుకొని జీవనం గడుపుతున్నారని, దీంతో వారికి చేతినిండా పని లేకుండా పోతుందని అన్నారు. కావున ప్రభుత్వం గుర్తించి సబ్సిడీ తరహాలో కులవృత్తి పనులు చేసుకునే నిరుపేద ప్రతి మేదరి కుటుంబానికిఉచితంగా 3వేల బొంగులను అందించేలా చర్యలు చేపట్టి ఆదుకోవాలని అన్నారు. దీంతో కొంతమేరకు వారి జీవితాల్లో ప్రగతి సాధ్యమవుతుందని కోరారు. ప్లాస్టిక్ బూతానికి స్వస్తి పలుకాలని,పర్యావరణానికి హానీ కలగని వెదురు ఉత్పత్తులను అధికంగా ప్రోత్సహించేలా ప్రభుత్వం దిశానిర్దేశం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మేదరి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు రేపాల లస్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు రేపాల మోహన్, జిల్లా సంయుక్త కార్యదర్శి శేర్ల రమేష్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రేపాల వేణుగోపాల్, చింత రాజు, మహిళ సంఘం జిల్లా అధ్యక్షురాలు బూర పద్మ, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఏకుల సాగర్, భూపాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి మస్న సంపత్, కోశాధికారి పట్నూరి శేఖర్ బాబు, గణపురం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద ప్రసాద్, కూచనపల్లి శ్రీధర్, నాయకులు, మేదరి కులస్థులు రేపాల రాజయ్య, కూచనపల్లి రాజయ్య, మస్న రవి, వలిపిరెడ్డి శేఖర్, ధీకొండ కర్ణసాగర్, రేపాల రాయమల్లు, మహిళా నాయకురాళ్లు, తదితరులు పాల్గొన్నారు.







# జీవో 58స్థలాలను క్రమబద్దీకరించాలి

**మహబూబాబాద్, సెప్టెంబర్20, ప్రభాతవార్త**



ప్రభుత్వ స్థలంలో నిర్మించుకున్న 125గజాలలోపు ఇండ్ల స్థలాలను ఉచితంగా క్రమబద్దీకరించేందుకు జీవో 58 ఉత్వర్వులు జారీ చేసినందున అధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్న నిరుపేద కుటుంబాల వివరాలను నమోదు చేస్తూ నివేదిక అందజేయాలన్నారు. స్థలాల వివరాల నివేదిక కొరకు వాస్తవ సమాచారం సేకరించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. మహబూబాబాద్‌లో 2వేలకు పైగా ఉన్నాయని కేసముద్రం, తొర్రూరులలో 400చొప్పున ఉన్నాయన్నారు. జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులతో బృందంగా ఏర్పడి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

# రాజకీయ కోణంలోనే బిజేపి మహిళా బిల్లు ప్రవేశ పెట్టింది

## మహిళ బిల్లును ఈఎన్నికల నుండే అమలు చేయాలి

## ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు



**కాటారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

రాజకీయ కోణంలోనే బిజెపి ప్రభుత్వం మహిళా బిల్లును ప్రవేశ పెట్టిందని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం కాటారం మండలంకు చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మాట్లాడారు. గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా బిల్లును ప్రవేశపెడితే బిజేపి మద్ధతు తెలుపలేదన్నారు. ఆమోదించిన మహిళ బిల్లును ఈఎలక్షన్ నుంచే అమలు చేయాలని శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను విస్మరించిన నేపథ్యంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ స్కీములను పథకాలతో ప్రజలకు మేలు చేయడానికి తీసుకొచ్చిందని శ్రీధర్‌బాబు తెలిపారు. ఈసమావేశంలో వారి వెంట కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, చిదినేపల్లి ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, దామెరకుంట సర్పంచ్ బాసాని రఘువీర్, మాజీ ఎంపిపి రాజనర్సు, ధన్వాడ మాజీ సర్పంచ్ కారెంగల తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉద్యోగులపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఆపాలి

## హన్మకొండ కలెక్టరేట్ ముందు అంగన్వాడీల ధర్నా

**హన్మకొండ,ప్రభాతవార్త**

అంగన్వాడీ ఉద్యోగులపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఆపాలని అంగనా వ్వాడీ ఉద్యోగుల గౌరవాధ్యక్షులు సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు.బుధవారం హన్మకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట రెండు గంటల పాటు ధర్నా చేపట్టారు.ధర్నాకు ముందు ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం నుండి అంగన్వాడీ ఉద్యోగులు సిఐటియు జెండాలు పట్టు కుని ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు.ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని అంగన్వాడీ ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి,సిఐటియు జిందాబాద్ కనీస వేతనాలు ఇవ్వాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ధర్నా అనంతరం అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడారు.అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత పది రోజులుగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న నిమ్మకు నీరెత్తినట్లు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు.మొండి వైఖరిని ప్రదర్శిస్తూ సమ్మెను విచ్చిన్నం చేయాలని కుట్ర చేస్తుందని సమ్మె మీద నిర్బంధాన్ని ప్రయోగిస్తుందన్నారు. అంగన్వాడీ టీచర్ల డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలన్నారు. ధర్నాలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గాదె ప్రభాకర్‌రెడ్డి,పుల్లా అశోక్,యూనియన్ నాయకులు,టీచర్స్,ఆయలు పాల్గొన్నారు.

# ప్రజల మన్నలు పొందడమే పోలీసుల ప్రధాన లక్ష్యం

## ములుగు డీఎస్పీ రవీందర్

**పస్ర ప్రభాతవార్త:**

ఎటువంటి క్లిష్టమైన నేరాలు అయిన నూతన టెక్నాలజీని ఉపయోగించి కేసులను చేధించడంలో పోలీసులు ముందుండాలని ములుగు డిఎస్పీ ఎన్.రవీందర్ అన్నారు. బుధవారం పసర పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిషన్కరించాలన్నారు. అదేవిధంగా పాత నెరగాళ్లపై నిఘా ఉండాలని, 100 డయల్ ఫిర్యాదుల పట్ల వేగవంతమైన స్పందన ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చెప్పటాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్ చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, రోడ్డు భద్రత, ఉమెన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్స్ పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పోలీసులంటే ప్రజల్లో గౌరవం పెరిగేలా ప్రతి ఒక్కరూ ప్రవర్తించాలన్నారు. పసర ఏజన్సీ ప్రాంతం అయినందున మావోయిస్టుల కార్య కలపాలపై ఎల్లపుడూ నిఘా ఉంచాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో మావోయిస్టులు గిరిజన యువతి, యువకులు, ప్రజలలో అనేక అపోహాలు సృష్టించి వారి సాధారణ జీవనానికి విఘాతం కలిగించే అవకాశం ఉన్నందున పోలీసులు ఎల్లప్పుడు ప్రజలతో మమేకమై వారి నుంచి సమాచారం సేకరిస్తూ మావోయిస్టు భావజాలం దరిచేరకుండా ప్రజలను, యవతను చైతన్య పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో





# పాడెమోసిన మంత్రి దయాకర్‌రావు

**కొడకండ్ల, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :**

మండలంలోని నరసింగాపురం గ్రామానికిచెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ నూనెముంతల వినోద భర్త సత్తయ్య అనారోగ్య సమస్యతో మృతిచెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బుధవారం సత్తయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని పాడెమోశారు. అదేవిధంగా ఏడునూతుల గ్రామానికి చెందిన కుదురుపాక రాములు మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, ఈజీఎస్ కౌన్సిల్ సభ్యులు అందె యాకయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, మండల యూత్ అధ్యక్షులు దేశగాని సతీష్‌గౌడ్, సీనియర్ నాయకులు చెంచు రాజిరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## మహిళలకు ఉచిత కుట్టుమిషన్‌లు,చీరలు పంపిణీ

నడికూడ,ప్రభాతవార్త:

పోచంపల్లి ఫౌండేషన్ వారి ఆద్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ తీసుకున్న మహిళలకు బుదవారం నడికూడ మండలంలోని చర్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి,ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో బీఆర్ఎస్ నాయకులు కుట్టుమిషన్‌లు,చీరలు అందించడం జరిగింది.ఈ సందర్భంగా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సమన్వయ సభ్యులు నందికొండ జయపాల్‌రెడ్డి,మండల యూత్ అద్యక్షుడు బొల్లారం అనిల్‌కుమార్,బీఆర్ఎస్ గ్రామ కమిటి అద్యక్షుడు శీలం దేవెందర్,నడికూడ మండల మైనారిటి సెల్ అద్యక్షుడు ఎండి ఇబ్రహీం,చర్లపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## తోటమైదానం వాకర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం



వరంగల్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

వరంగల్ నగరంలోని గోపాల స్వామి గుడి తోట మైదానం వాకర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏన్నికలలో ప్రతిరోజు తోట మైదానంలో వాకింగ్ చేయడానికి వచ్చే మొత్తం 500 పై చిలుకు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ప్రెసిడెంట్ గా గరిదాసు జయప్రకాష్, కార్యదర్శిగా మర్రి వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ కుమారస్వామి, ఐలయ్య, జాయింట్ సెక్రెటరీ పులి. ప్రభాకర్, కోశాధికారి పి.సాంబయ్య, సహాయ కోశాధికారి మధుసూదన్, గౌరవ అధ్యక్షులు ఏ.అంజయ్య గౌరవ సలహాదారులు పి.రవి ప్రసాద్, పులి సుదర్శన్, జి.సారయ్య, కె.వెంకటేశ్వరరావు, కార్యకర్గ సభ్యులు ఆర్ ప్రకాష్, ఎస్ సత్యనారాయణ, జి.రాము, వి.రమేష్ జి.మురళి, పి.కృష్ణ, ఏ.సుధాకర్, ఎం.భాస్కరరావు. చిగురుమామిడి ప్రభాకర్, యోగా కన్వీనర్ పి.సత్యగారాయణ, షటిల్ కన్వీనర్ వి.సుబ్యారావులను ఎన్నుకున్నారు. వీరి కాల పరిమితి రెండు సంవత్సరాలు ఉంటుందని దీనికి ఎన్నికల నిర్వహణ కమిటీగా వ్యవహరించిన రవి ప్రసాద్, అంజయ్యలు తెలిపారు.

## డివిజన్‌లో లేబర్ కార్డు దరఖాస్తు కేంద్రం

పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 37వ డివిజన్ తూర్పుకోట పోచమ్మ దేవాలయం సమీపంలో గల లేబర్‌కార్డు నమోదు కేంద్రాన్ని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ బుధవారం ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ ఇంటికి.. మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా డివిజన్‌లో పర్యటిస్తున్న సందర్భంలో చాలామంది లేబర్ కార్డుకు సంబంధించి సమస్యలు తన దృష్టికి తీసుకొచ్చారని, దానిలో కొందరు కార్డు గడువు పూర్తయిన వారు, అప్లై చేసుకోని వారు ఉన్నారని, వారందరి సమస్య పరిష్కారం కోసమే ఖిలా వరంగల్‌లో ఈ లేబర్ కార్డు దరఖాస్తు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఏ అవసరం ఉన్నా అనుగుణంగానే తాను పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, లేబర్ విభాగ అధికారులు, ముఖ్య నాయకులు, తదితరులు హాజరయ్యారు.




## ఆలిండియా పోలీస్ బ్యాట్మెంటన్ పోటీలకు ఎంపికైన పోలీస్ అధికారులు



వరంగల్ క్రైం సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో విధులు నిర్వహిస్తున్న అదనపు డిసిపి సంజీవ్ తో పాటు స్పెషల్ బ్రాంచ్ ఎసిపి యం.జతేందర్ రెడ్డి త్వరలో జరగబోయే ఆలిండియా పోలీస్ బ్యాట్మెంట్ అర్హత సాధించారు. ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోలీస్ బ్యాట్మెంటన్ క్రీడల్లో అదనపు డిసిపి సంజీవ్, ఏసిపి జితేందర్ రెడ్డి యాబై సంవత్సరాల డబుల్స్ విభాగంలో ఫైనల్స్ లో విజయం సాధించి ఆలిండియా పాలీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఇరువురు పోలీసు అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్ బుధవారం అభినందించడంతో పాటు రాబోవు అలిండియా పోటీల్లో విజయం సాధించాలని ఆల్ ది బెస్ట్ తెలియజేసారు.

## రేషన్ డీలర్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నడికూడ,ప్రభాతవార్త:

పరకాల నియోజక వర్గంలోని నడికూడ మండలం చౌటుపర్తి గ్రామంలో రేషన్ డీలర్ గూడెం కృష్ణమూర్తి మృతి చెందగా విషయం తెలుసుకున్న బీజేపి నాయకుడు,పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి సందర్శించి కృష్ణమూర్తి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.వారి కుటుంబానికి బీజేపి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.పరామర్శించిన వారిలో ఆయనతో పాటు బీజేపి పార్టీ మండల అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి,నాయకులు దుబాసి వెంకటస్వామి,గూడెం ఆనందం,మేకమల్ల వీరయ్య,దుబాసి దశరథం,గూడెం అనిల్,పున్నం అశోక్ తదితులు పాల్గొన్నారు.

## సికెఎం కళాశాలలో ఎన్‌సిసి శ్రమదానం




పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

వరంగల్ సికెఎం కళాశాల ఎన్‌సిసి 10వ బెటాలియన్ ఇండియన్ స్వచ్ఛ లీగ్ ప్రోగ్రాంలో భాగంగా కళాశాలలో బుధవారం శ్రమదానం నిర్వహించినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శశిధర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యమని, మనచుట్టు ఉండే పరిసరాలు, చదువుకునే కళాశాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

సమాజ సేవే మాధవ సేవ అని, ఎన్‌సిసి క్యాడెట్లు సమాజ సేవలో ముందు ఉంటారని, వారిశ్రమ ఎప్పటికి వృథా కాదన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ధర్మారెడ్డి, లైబ్రేరియన్ అనిల్, కెప్టెన్ డాక్టర్ పి.సతీష్ కుమార్, రమేష్, 70 మంది ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.




## బల్దియా పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య శిబిరం



పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

సఫాయి మిత్ర సురక్ష షెహార్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్య కార్మికుల భద్రత, శ్రేయస్సు కోసం బుధవారం బల్దియా ఆధ్వర్యంలో బుధవారం ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ప్రతిమ క్యాన్సర్ ఇన్సిట్యూట్ వారి సహకారంతో బల్దియా ప్రధాన కార్యాలయంలోని ఇండోర్‌స్టేడియంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, మేయర్ గుండుసుధారాణిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వాన్ షమీం మసూద్, అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, సిఎంహెచ్‌ఓ డా.రాజేష్, బయాలజిస్టు మాధవరెడ్డి, హెచ్‌ఓ రమేష్, ఎస్‌ఐ శ్యామ్‌రాజ్, ఆస్పత్రి డైరెక్టర్లు డా.అవినాష్ తిప్పని, డా.రాహుల్ నారాయణ్, క్లినికల్ అంకాలజిస్టు డా. సుచిత్ర తిప్పని, హెడ్ నెక్ సర్జరి అంకాలజిస్టు డా.అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తవాడ బొడ్రాయి ప్రతిష్టాపన వాయిదా

వరంగల్ ఎసిపి బోనాల కిషన్

పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ 12, 22, 23 డివిజన్లకు సంబంధించి కొత్తవాడలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం వాయిదా వేయాలని వరంగల్ ఎసిపి బోనాల కిషన్ తెలిపారు. బొడ్రాయి ప్రతిష్టాపన అక్టోబర్ నెలలో చేపట్టాలని 23వ డివిజన్ నాయకులు కొన్ని నెలలుగా ఏర్పాటు చేస్తుండడంతో మూడు డివిజన్లకు చెందిన స్థానికుల మధ్య భిన్నభిప్రాయాలు ఏర్పడి గొడవలు చెలరేగడంతో కార్పొరేటర్లు, స్థానిక నాయకులు ఎసిపి కిషన్‌ను సంప్రదించారు విషయం నగర కమిషనర్ ఎ.వి.రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లారు. బొడ్రాయి ప్రతిష్టాపన చేయదలచిన నిర్వాహకులు, అలాగే స్థానిక పెద్దల అభిప్రాయాలు పరిగణనలోనికి తీసుకోవాలని, అలాగే ఎన్నికలు సమీపిస్తున్నందున ఎన్నికలు ముగిసిన తర్వాత స్థానికుల అభీష్టం మేరకు నిర్వహించుకోవాలని సూచించారు. స్థానిక పెద్దలతో పాటు ప్రజలు ఈ విషయం గమనించి ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజలందరి ఏకాభిప్రాయంతోనే బొడ్రాయి ప్రతిష్టాపన నిర్వహించాలని ఎసిపి కిషన్ సూచించారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార స్వామి, మట్టెవాడ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్లు, స్థానిక పెద్దలు, ముఖ్య నాయకులు చిప్ప వెంకటేశ్వర్లు యెలుగం సత్యనారాయణ, నీలం రాజు, కిశోర్, అడెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అండదండలతో మార్కెట్‌ను అభివృద్ధి చేస్తా

మార్కెట్ కమిటీ చైర్మన్ నిప్పానీ హైమావతి సత్యనారాయణ

పరకాల,ప్రభాతవార్త:

పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తమకు అప్పగించడం చాలా ఆనందంగా ఉందని మార్కెట్ కమిటీ చైర్మన్ నిప్పానీహైమావతి సత్యనారాయణ అన్నారు.ఎమ్మెల్యే అండదండలతో పరకాల ఉమ్మడి మండల అన్నదాతల శ్రేయస్సు కోసం పాటుపడతానని అన్నారు.రైతుల మేలు కోసం పని చేసి మార్కెట్ అభివృద్ధికి శయశక్తుల కృషి చేస్తానని స్పష్టం చేశారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనగామ వార్త



# యువత నైపుణ్యాలు పెంచుకోవాలి

**-జాబ్‌మేళాతో యువతీయువకులకు ఉద్యోగఅవకాశాలు**



పాలకుర్తి, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త): తెలంగాణలోని యువతీ యువకులు నైపుణ్యం పెంపొందించుకోవాలని జాబ్‌మేళాతో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు భారీగా వస్తాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలో డీఆర్‌డీఏ జనగామ ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టుల సంయుక్త ఆధ్వర్యంలో బృందావన్ గార్డెన్‌లో నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు మంత్రి దయాకర్‌రావు, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ జనగామ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని 80కంపెనీలు పాల్గొన్నాయని, ఈ కంపెనీల ద్వారా సుమారు 15వేల205మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ఇప్పటికే ఇక్కడికిక్కడే కొందరికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. మిగతా వాళ్లకు తరువాత కాల్ లెటర్స్ పంపిస్తారని చెప్పారు. జనగామ జిల్లాకు చెందిన నిరుద్యోగులు ప్రత్యేకంగా పాలకుర్తి నియోజకవర్గం నిరుద్యోగులకు మంచి సదవకాశం కలిగిందని ఈ అవకాశాన్ని అనేకమంది ఉపయోగించుకున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి కేటీఆర్ కృషితో తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. ఇప్పటికే సీఎం కేసీఆర్ రాష్ట్రంలో లక్షా 35వేల ఉద్యోగాలను భర్తీచేయడం జరిగిందని అన్నారు. ఇంకా ఆయా శాఖల్లో ఖాళీగా ఉద్యోగాలను గుర్తించి ఇప్పటికే 90వేల ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలోనే ఉద్యోగాలే కాదు ప్రైవేటు రంగంలోనూ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం కృషిచేస్తుందని అన్నారు. జనగామ జిల్లాలోని నిరుద్యోగుల కొరకు మెగాజాబ్‌మేళాలో పాల్గొని ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఆయా కంపెనీలకు అభినందనలు తెలిపారు. అర్హతలు, ప్రతిభ ఉంటే అవకాశాలకు కొదువ లేదని, ఉద్యోగార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగ యువతీ యువకులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలో పెట్రోల్‌పంపుల ఆకస్మిక తనిఖీలు

జనగామ టౌన్, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త):



జనగామ జిల్లా వ్యాప్తంగా వివిధ పెట్రోల్ పంపులలో రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ వి.అనిల్‌కుమార్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సూచనల మేరకు బుధవారం జాయింట్ టీమ్ కమిటీ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెట్రోల్ పంపులలో తాగునీరు, టాయిలెట్స్, ఫైర్‌సేఫ్టీ, సేల్స్ తదితర అంశాలపై వారు సాయినాథ్ సర్వీసింగ్‌స్టేషన్, శ్రీ ఆనంద సర్వీస్ స్టేషన్, పాలకుర్తి, సేవాలాల్ ఫిల్లింగ్‌స్టేషన్ కామారెడ్డిగూడెం, గోదావరి ఫిల్లింగ్‌స్టేషన్ గొల్లపల్లి, శ్రీలత ఫిల్లింగ్ స్టేషన్ చెన్నూరు, శ్రీరాజమ్మ ఫిల్లింగ్‌స్టేషన్, చాముండేశ్వరి ఫిల్లింగ్‌స్టేషన్, శ్రీసాయి మల్లీ ఫిల్లింగ్‌స్టేషన్ జనగామ, శ్రీసాయి వికాస ఫిల్లింగ్‌స్టేషన్ పెంబర్తిలలో తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి కల్తీలేని పెట్రోల్, డీజిల్‌లను మాత్రమే విక్రయించాలని తెలిపారు. పెట్రోల్ పంపులలో ఐదులీటర్ల ప్రామాణిక కొలత పాత్ర ద్వారా పెట్రోల్, డీజిల్ స్వయంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పెట్రోల్ పంపులు నిర్వహించాలని లేనియెడల చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా వారుహెచ్చరించారు. ఈ తనిఖీలలో జాయింట్ టీం కమిటీ సభ్యులు డీఎస్‌వో ఎం.రోజారాణి, లీగల్ మెట్రాలజీ అధికారి శ్రీనివాస్, ఐఓసి సేల్స్ అధికారి పృథ్వీరాజ్, సంబంధిత డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, దేవా తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లగడ్డ గణపతికి ప్రత్యేకపూజలు

జనగామ కల్చరల్, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త):



జనగామ జిల్లాకేంద్రంలోని గుండ్లగడ్డ కాలనీలో బుధవారం బొజ్జగణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వినాయకుడికి ఇష్టమైన రోజు కావున భక్తులు గణపతికి వివిధ రకాల పూలతో స్వామివారిని అలంకరించారు. అనంతరం ప్రత్యేకపూజలు చేసి పండ్లు, పాయసం నైవేద్యాలను స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో గుండ్లగడ్డలోని భక్తులు, చిన్నారులు అధికసంఖ్యలో పాల్గొని బొజ్జగణపయ్యకు దర్శించుకున్నారు.

## ఏఐటీయూసీ భవన నిర్మాణ, హమాలీ నూతన మండల కమిటీ ఎన్నిక

దేవరుప్పుల, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త): దేవరుప్పుల మండల ఏఐటీయూసీ భవన నిర్మాణ, హమాలీ సంఘం నూతన మండల కమిటీని సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, హమాలీసంఘం జిల్లా అధ్యక్షులు యాకూబ్, జీడి ఎల్లయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. దేవరుప్పుల మండల భవన నిర్మాణ సంఘం అధ్యక్షులుగా గజిపాక ఆగయ్య, హమాలీ సంఘం అధ్యక్షులుగా కొడిశాల శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సోమయ్య, బెజగం ఎల్లయ్య, పైండ్ల సుధాకర్, ఎడ్ల సోమనారాయణ, భిక్షపతి, రాములు, ఎం.నరసింహ, గద్దరవి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కడియంను కలిసిన రైతులు

చిల్పూర్, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త):



చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామ రైతులు మాజీ సర్పంచ్ కొయ్యడ రాందాస్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్సీ కడియంశ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఖరారు కావడంతో శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా ప్రభుత్వం రైతులకోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ కార్యక్రమం ద్వారా మంజూరైనటువంటి డబ్బులు రైతులకు ఇవ్వకపోవడంతో మంగళవారం రైతులు బ్యాంక్‌కు వెళ్లి డబ్బులు ఇవ్వకపోవడానికి గల కారణం ఏమిటో చెప్పాలని బ్యాంక్ మేనేజర్‌ను అడగగా నిర్లక్ష్య సమాధానం చెప్పాడని తెలిపారు. అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం అని తప్పకుండా అర్హులైన ప్రతీ రైతుకు రుణమాఫీ డబ్బులు వస్తాయని, చిల్పూర్ మండలంలోని ఇండియన్ బ్యాంక్‌పరిధిలోని ఏడు గ్రామాల రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని కలెక్టర్‌తో మాట్లాడి త్వరలోనే సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉడుత వెంకటనారాయణ, గొంగిడి కృష్ణమూర్తి, కేశిరెడ్డి కర్ణాకర్‌రెడ్డి, మాలోతు రాజు, పల్లపు ఐలయ్య, శ్రీనివాస్, ప్రదీప్, ఉపేందర్, కనకరాజు, కొమురయ్య, సత్తయ్య, తిరుపతి, భిక్షపతి, సాంబరాజు, నాగరాజు, యాదగిరి, కనకరాజు, శంకర్, రామకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద గీతకార్మికుడి కుటుంబానికి ఎల్ఓసీ అందచేత

బచ్చన్నపేట, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త):



మండలంలోని నిరుపేద గీతకార్మిక సామాజిక వర్గకుటుంబానికి చెందిన ఎం.ప్రభాకర్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా వైద్యానికి పెద్దమొత్తంలో డబ్బులు అవసరం కాగా బాధితునిది పేదకుటుంబం కావడంతో స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ స్పందించి రూ.1.50లక్షలు ఎల్ఓసీ మంజూరు చేయించి మంజూరు పత్రాన్ని ఆస్పత్రిలో బాధితుని కుమారుడు రాకేష్‌కు అందచేశారు. ఈసందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు నాగపురి కిరణ్‌కుమార్‌కు, సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో ఉదయ్, రాజు, అజయ్, చిరంజీవి, రాకేష్, హరి పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల మహాధర్నాను విజయవంతం చేయండి

రఘునాథపల్లి, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ప్రమాదాల నివారణకు సేఫ్టీ మోకులు, తాటి ఈత వనాలకు పోవడానికి మోటారు బైక్‌లు ఇస్తామని ఆశ చూపిస్తున్నారు తప్ప ఆచరణలో ఇవ్వడం లేదని తక్షణమే గీత కార్మికులందరికి మోటారు బైక్‌లు, సేఫ్టీ మోకులు ఇవ్వాలని ప్రభుత్వానికి తెలంగాణ కల్లుగీత కార్మికసంఘం మండల కమిటీ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఖిలాషాపురం గ్రామంలో తెలంగాణ కల్లుగీత సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదులక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, వారి సంక్షేమంకోసం బడ్జెట్‌లో ఐదువేల కోట్ల రూపాయలు కేటాయించాలని, ప్రభుత్వం కల్లుగీత వృత్తిని ఆధునీకరించి రాష్ట్రంలోని అన్ని జిల్లాకేంద్రాలలో నీరా తాటి ఉత్పత్తుల కేంద్రాలను నెలకొల్పి కల్లుగీత నిరుద్యోగ యువతను మహిళలకు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంల ద్వారా శిక్షణ ఇచ్చి కల్లుగీతను పరిశ్రమగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే శాస్త్రజ్ఞుల ద్వారా పరిశోధన చేసి పొట్టి జాతి తాటి ఈత వనాలను పెంచాలని ప్రతీ గ్రామానికి చెట్ల పెంపకానికి ఐదు ఎకరాల భూమి కొని ఇవ్వాలని కల్లుగీత కార్మికులకు ఇస్తున్న పెన్షన్ 2వేల నుంచి 5వేలకు పెంచాలని గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, గీతకార్మికుల సమస్యల పరిష్కారంకోసం ఈనెల 22న హైదరాబాద్‌లో జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బాల్నె రాజయ్య, కుర్ర రాజు, బండమీది వెంకన్న, కుర్ర పాపయ్య, రంగు మురళీ, శంకరయ్య, వంగ నాగయ్య, తాళ్లపల్లి భాస్కర్, బండమీది కుమార్, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్వీపర్‌కు వేయిరూపాయలు ప్రకటించిన వైస్ ఎంపీపీ

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త): మండలంలోని తాటికొండ హైస్కూల్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్న ఎండి.షాజహాన్‌కు జీతం చాలడం లేదని సహకరించాలని వైస్ ఎంపీపీని ఆమె కోరగా స్పందించిన వైస్ ఎంపీపీ తాను సొంతంగా నెలకు రూ.1వేయి ఇస్తానని ప్రకటించారు. ఈసందర్భంగా మూడు నెలల జీతం మూడువేల రూపాయలు బుధవారం షాజహాన్‌కు అందచేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డుసభ్యులు ఉమ్మగోని రమ రాజు, బర్మా రాజయ్య, యూత్‌నాయకులు తాడూరి సునీల్, అక్కినపల్లి రాజు, బండ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం




**తరిగొప్పుల, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త) :** మండలకేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మహిళ రిజర్వేషన్ కల్పిస్తున్నందుకు హర్షం వ్యక్తంచేస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువమోర్చ అధ్యక్షుడు మైపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అమలుకాని మహిళ రిజర్వేషన్ బిల్లు మన ప్రధాని నరేంద్ర మోడీ 33శాతం రిజర్వేషన్ బిల్లు మహిళలకు కల్పిస్తూ పెద్దపీట వేసినందుకు మహిళలందరు ప్రధానికి రుణపడి ఉంటారని అన్నారు. ఇది చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోతుందని, మహిళ సాధికారతకు ఎంతో ఉపయోగకరమన్నారు. అనంతరం ఆపార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళా బిల్లుపై హర్షం వ్యక్తంచేస్తూ మోడీ జన్మదినం సందర్భంగా బీజేపీ రాష్ట్రనాయకుడు నెల్లుట్ల ప్రీతం అనునిత్యం పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కీలకపాత్రపోషించి పునాదిరాయిలాంటి వారు కార్యకర్తలను గుర్తించి పదిలక్షల ప్రమాద బీమా చేయించినందుకు గాను బీజేపీ మండల శాఖ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. కార్యక్రమంలోరామ్ నరసింహారెడ్డి, రామ్ బ్రహ్మచారి, తలకొక్కుల శ్రీనివాస్, రాజు, వీరకుమార్, ఎల్లయ్య, పోషయ్య, రాజ్‌నాయక్, వెంకటేష్, అరవింద్, ప్రవీణ్‌నాయక్, సంపత్, శ్రీకాంత్‌నాయక్, రాజు యాదవ్, సతీష్; సాగర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కడియంను కలిసిన వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి



**స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త) :** స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని స్టేషన్‌ఘన్‌పూర్ మండల వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందచేశారు. ఈసందర్భంగా కడియం వైస్ ఎంపీపీని శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్సీ కడియం శ్రీహరితో నియోజకవర్గ రాజకీయ సమీకరణాలపై చర్చించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా అధిష్టానం ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపుకు కృషి చేస్తానని అన్నారు.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**జఫర్‌గడ్, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త) :**



గణపతి నవరాత్రులలో భాగంగా మూడవరోజు పురస్కరించుకుని బుధవారం ఆర్యవైశ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం హాలులో ప్రతిష్టించబడిన వినాయకునికి తొలుత మహిళలు భక్తిశ్రద్ధలతో పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గందె సోమన్న, అంచూరి యుగంధర్, గందె సీతారాములు, దాంశెట్టి రామయ్య, అంచూరి కమల, గందె అనిత, సమత, దాంశెట్టి శ్రావ్య, దొడ్డ ఉమ, కవిత, బోనగిరి శ్రవణ్, ఇమ్మడి అశోక్, దొడ్డ రాజు, దొడ్డరమేష్, దాంశెట్టి సోమన్న పాల్గొన్నారు.

## గులాబీ గూటికి సీతారాంపురం గ్రామ మిత్ర యూత్‌నాయకులు

**దేవరుప్పుల, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త) :** మండలంలోని సీతారాంపురం గ్రామానికిచెందిన బీజేపీ యువజన నాయకులు, మిత్ర యూత్‌సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో మంనరతి దయాకర్‌రావు సమక్షంలో బుధవారం వారు గులాబీ కండువాలు కప్పుకున్నారు. వారిని మంత్రి దయాకర్‌రావు పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జి.శ్రీనివాస్, డి.అఖిల్, జి.రాకేష్, సిహెచ్.అఖిల్, జి.శ్రీకాంతన, ఎ.శ్రీకాంత్, వి.విజయ్, ఎ.నవీన్, జి.ప్రదీప్, ఎ.ప్రదీప్, ఎ.సందీప్, జి.నవీన్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, సర్పంచ్ రెడ్డిరాజుల రమేస్, నాయకులు వల్లాసుందర్‌రాంరెడ్డి, రామ్‌సింగ్, చింతరవి, కోతి ప్రవీన్, యాకూబ్‌పాషా,వీరన్న, అంజయ్య, జలంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**జఫర్‌గడ్, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త) :**



మండలంలోని రఘునాథపల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బొమ్మినేని శ్రీదేవి, ఎంపీటీసీ ఎర్ర వెంకటస్వామి ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహాధికారి డాక్టర్ వి.రఘుబాబు పాల్గొని మాట్లాడుతూ పాడి రైతులకు పశుగ్రాసాల పెంపకం, దూడల పెంపకం, లింగ నిర్ధారణ వీర్యం గురించి రైతులకు వివరించారు. ఈ శిబిరంలో ఉప్పుగల్ పశువైద్యాధికారి డాక్టర్ కె.శ్రీనాథ్ 59పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణ చేసి పశువులకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర సూపర్‌వైజర్ వై.రాజేశ్వరరావు, గోపాలమిత్రలు ఎన్.రమణాచారి, ఎండి.ఆయుస్, జి.రాజు, జే.రాజేష్, ఎల్.జగ్గుమాల్ గ్రామస్తులు పాడిరైతులు పాల్గొన్నారు.

## ట్రైకోడెర్మా తో అధిక ఉత్పత్తి

**కురవి, సెప్టెంబర్20, (ప్రభాతవార్త)** ట్రైకోడెర్మాను పొలంలో చల్లడం వలన అధిక ఉత్పత్తి సాదించవచ్చని మల్యాల కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ మాలతీ, కిశోర్‌లు అన్నారు. బుధవారం వరంగల్‌కు చెందిన బిఎస్సి అగ్రికల్చర్ విద్యార్థినులు రూరల్ అవెర్‌నెస్‌లో భాగంగా మండలకేంద్రంలో నాలుగు నెలల కాలవ్యవధిలో రావేవ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ట్రైకోడెర్మాతో భారీ ఉత్పత్తులు చేసుకునే విధానాన్ని వ్యవసాయ విద్యార్థినులు కీర్తన, రంజని, రికిత, ప్రవలిక, హరిప్రియ రైతుల ఆధ్వర్యంలో ప్రదర్శించారు. 100కేజీల ఎఫ్‌వైఎంలో ఒక కేజీ ట్రైకోడెర్మా కలిపి సుమారు ఒకవారం పాటు ఉంచి దాన్ని పొలంలో చల్లడం వలన అనేక రకాల పంట తెగులను నివారించవచ్చని విద్యార్థినులు రైతులకు అవగాహన కల్పించారు.

## రేపు మహబూబాబాద్ జోనల్‌స్థాయి క్రీడలు రెడ్యాలలో

**మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్20, (ప్రభాతవార్త)** మహబూబాబాద్ జోనల్‌స్థాయి క్రీడలను ఈ నెల 22న రెడ్యాలలో నిర్వహి స్తున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోనల్ సెక్రటరీ మోహన్ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడల్లో గార్ల, బయ్యారం, మహబూబాబాద్ మండలాలకు చెందిన గతంలో ఎంపికైన అండర్-14, అండర్-17 బాలబాలికలు కబడ్డి, ఖోఖోతో పాటు వాలీబాల్ క్రీడల్లో ఎంపిక చేసిన క్రీడాకారులతో నిర్వహించడం జరుగుతుందని పెర్కొన్నారు. మూడు మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు అదే రోజు ఉదయం 9గంటలకు సకాలంలో క్రీడాకారులను తీసుకొని రావాలని సూచించారు.

# పాలకుర్తి వార్త

## మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లోచేరిన వావిలాల మాజీసర్పంచ్

**పాలకుర్తి, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త) :**



మండలంలోని వావిలాల గ్రామానికిచెందిన మాజీ సర్పంచ్ అనపర్తి ఉపేంద్ర వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు నారబోయిన యాకయ్య, వసంత, సతీష్, వెంకన్న, ఉత్తెపు ఎల్లయ్య, అనపర్తి కరుణాకర్, సందీప్, మైసయ్య రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం మండలకేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తాము దయన్న విజయానికి కృషిచేస్తామన్నారు. మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఆయన తెలిపారు.

## మంత్రిని కలిసిన జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు

**పాలకుర్తి, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త) :**



సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును సంఘం నాయకులు కోరారు. బుధవారం మండలకేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ సీఎం దృష్టికి తమ విషయం తీసుకెళ్లాలని జనగామ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘం నాయకులు కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సమస్యను క్యాబినెట్ మీటింగ్‌లో ప్రస్తావిస్తానని సీఎం కేసీఆర్ దృష్టికి తప్పకుండా తీసుకెళ్తానని మీకు సరైన న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు గోరంట్ల యాదగిరి, తాడూరి రమేష్, ప్రజ్ఞాపురం వెంకటేశ్వర్లు, మాచర్ల రమేష్, బక్కం రాజ్‌కుమార్, శివకృష్ణ, బాకీ వెంకటేశ్వర్లు, రవీందర్‌రెడ్డి, బాలాజీ, జ్ఞానానందం, నరేష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యశోధక సమాజ్ ఆవశ్యకతపై సదస్సు విజయవంతం చేయండి

**పాలకుర్తి, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త) :** సత్యశోధక్ సమాజ్ ఆవిర్భవించి 150సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈనెల 23న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బుధవారం మండలకేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆలిండియా ఎరుకల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు మాట్లాడుతూ జ్యోతిరావుపూలే దంపతులు సమాజానికి అనేక సేవలు చేశారని అన్నారు. ఈనెల 23న సత్యశోధక సమాజ్ ఆవశ్యకతపై సదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సుకు అందరు తరలిరావాలని తెలిపారు. కార్యక్రమంలో సాంబయ్య, మానుపాటి అశోక్, జంపయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# క్లరికల్ స్టాఫ్ అవుట్ సోర్సింగ్ నిలిపి వేయాలి

*కోల్‌బెల్ట్, సెప్టెంబర్20, ప్రభాతవార్త*



సింగరేణిలో యాజమాన్యం క్లరికల్ స్టాఫ్‌ను అవుట్ సోర్సింగ్ పద్దతిలో నియామకాన్ని నిరసిస్తూ భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద బుధవారం సెక్రటేరియల్ స్టాఫ్ ఆద్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బోగ రమేష్ మాట్లాడుతూ సింగరేణి భవన్‌లో క్రాంటాక్ట్ ద్వారా హైస్కిల్డ్ అనే పేరుతో ఎఫ్ అండ్ ఏ, మార్కెటింగ్, పర్చేజ్ వంటి విభాగాల్లో అవుట్ సోర్సింగ్ పద్దతిలో నియామకాలను చేపట్టాలని నిర్ణయించటం పట్ల తీవ్రంగా ఖండించారు. వీటీసీలలో కాంట్రాక్ట్ పద్దతిలో ఇన్స్ స్టక్టర్, మైనింగ్ స్టాప్, టెక్నికల్ స్ధాఫ్ అందరూ ఏకతాటిపైకి వచ్చి స్పందించి నిరసనలు తెలిపి అడ్డుకోవటం జరిగిందన్నారు. సింగరేణిలో ఇతర విభాగాల్లో అవుట్ సోర్సింగ్ పద్దతిని అమలు చేయాలని చూస్తుందని, దీంతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జీఎం బళ్లారి శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసిడెంట్ చిప్పకుర్తి రమేష్, నాయకులు మాతాడి సునీత, నామని రానాప్రతాప్, కీరం, మల్లేపల్లి రవి, దాసారపు సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో పర్యటించిన చైర్‌పర్సన్

*భూపాలపల్లి, సెప్టెంబర్20, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 17వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ పర్యటించారు. సుభాస్ కాలనీ 17వ వార్డు కౌన్సిలర్ ముంజంపల్లి మురళీధర్‌తో కలసి వార్డులో కలియ తిరుగతూ కాలనీ ప్రజలకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ సైడు కాల్వల, మంచినీటి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్వశక్తి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. వార్డు అద్యక్షుడు మచ్చ భద్రయ్య, బిఆర్ఎస్ నాయకులు కట్ట నరసింహాచారి, బాలరాజు, మోర లక్ష్మి, ఐలయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తపాల పొదుపు పథకాలపై అవగాహన సదస్సు

*భూపాలపల్లి, సెప్టెంబర్20, ప్రభాతవార్త*



తపాల శాఖ తలపెట్టిన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈనెల 22న చిట్యాల మండలం చల్లగరిగ గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించటం జరుగుతుందని భూపాలపల్లి సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ భూక్య విజయ్ తెలిపారు. ఈనెల 22న ఉదయం 11 గంటలకు చిట్యాల మండలంలోని చల్లగరిగ పంచాయతి పరిధిలోని పోస్ట్ ఆఫీస్‌లో తపాల శాఖ అందిస్తున్న పొదుపు పథకాలు, ఖాతాలు, తపాల శాఖ భీమా యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఆ రోజు వివిధ రకాల ఖాతాలు తెరవటంతో పాటు తపాల జీవిత భీమా పాలసీలు చేస్తామన్నారు. అలాగే ఐపిపిబి ద్వారా అందిస్తున్న ప్రమాద భీమా పాలసీలు రూ.399, 396 లకే 10 లక్షల ప్రమాద భీమా పాలసీలు అందిస్తున్నామన్నారు. తపాల శాఖ ద్వారా అందిస్తున్న వివిధ రకాల పొదుపు ఖాతాలు, తపాల భీమా పాలసీల ఉపయోగాలను తెలుసుకోవటానికి గొప్ప అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఈ అవకాశంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భూక్య విజయ్ కోరారు.

## సింగరేణిలో వేగవంతం అవుతున్న ప్రవేటీకరణ

*కోల్‌బెల్ట్. సెప్టెంబర్20, ప్రభాతవార్త*



సింగరేణి సంస్థ పురోగతికై అహర్నిషలు శ్రమిస్తున్న యాక్టింగ్ క్లర్క్‌లను తక్షణమే పర్మినెంట్ చేయాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కనీస సమయపాలన లేకుండా, పర్మినెంట్ కార్మికుల కన్నా యాక్టింగ్ క్లర్క్‌లే అధిక శ్రమ చేస్తూ దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత అనేక సంవత్సరాలుగా యాక్టింగ్ క్లర్క్ విధులను నమ్ముకొని వందలాది మంది సింగరేణి వ్యాప్తంగా జనరల్ మజ్దూర్స్ పనిచేస్తున్నారని అన్నారు. పేరుకే పర్మినెంట్ ఉద్యోగం కానీ చేస్తున్నది మాత్రం వెట్టి చాకిరి పని అని అన్నారు. అత్యంత టెక్నికల్ పరిజ్ఞానం కలిగిన యాక్టింగ్ క్లర్క్‌లను సంస్థ పురోభివృద్ది కోసం వాడుకోవాలని కోరారు. ఇప్పటి వరకు గత కొంత కాలంగా పనిచేస్తున్న యాక్టింగ్ క్లర్క్‌లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు జనార్ధన్, కాసర్ల ప్రసాద్‌రెడ్డి, నామాల శ్రీనివాస్, రాళ్లబండి బాపు, రవి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉద్యోగులకు మెడికల్ కార్డు కోసం మరో అవకాశం

*కోల్‌బెల్ట్, సెప్టెంబర్20, ప్రభాతవార్త*



సింగరేణి సంస్థలో పని చేసి వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ చేసిన మాజీ ఉద్యోగులకు వారి భార్యలకు సీపీఆర్ఎంఎస్ఎన్ఈ హెల్త్ కార్డుల కోసం ధరఖాస్తు చేసుకునేందుకు చివరి అవకాశం కల్పించటం జరిగిందని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు వెల్లడించారు. జేబీసీసీఐ ప్రకారం కోలిండియా బోర్డు ట్రస్ట్ ఆఫ్ ట్రస్టీస్ వారి సమావేశాల్లో తీసుకున్న నిర్ణయం ప్రకారం మెడికల్ కార్డు పొందుటకు ఆఖరు తేది 31.12.2023 వరకు పొడిగించటం జరిగిందని అన్నారు. గతంలో సీపీఆర్ఎంఎస్ హెల్త్ కార్డు కోసం అప్లై చేసుకునేందుకు పలుమార్లు సర్క్యులర్‌లు జారీ చేసినప్పటికి ఏ కారణం చేతనైనా పథకంలో చేరుటకు ధరఖాస్తు చేసుకోని వారు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని, ఇందుకోసం సంబందిత వివరాల కోసం గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద సంక్షేమాధికారులను సంప్రదించాలని కోరారు.

## మద్యాహ్న భోజన కార్మికులను ఉద్యోగులుగా గుర్తించాలి

*భూపాలపల్లిరూరల్, సెప్టెంబర్20, ప్రభాతవార్త*

మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటియుసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహాయ కార్యదర్శి కుడుదుల వెంకటేష్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం జిల్లాకు చెందిన కార్మికులు ధర్నా చేపట్టిన అనంతరం అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 600 మంది పలు ప్రభుత్వ పాఠశాలల్లో మద్యాహ్న భోజన కార్మికులకుగా పనిచేస్తున్నారని , తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని ప్రకటించి నేటి వరకు అమలు చేయటం లేదని అన్నారు. కేవలం 1000 రూపాయల గౌరవ వేతనంతో పనిచేస్తున్నారని, కనీస వేతనం 26 వేలు చెల్లించాలని కోరారు. అదే విధంగా మెస్ చార్జీలను 12 నుండి 15 వరకు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న 18 మాసాల వంట సామాగ్రి బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెరుగు రమేష్, పరమండ్ల పద్మ, సుగుణ, లక్ష్మి, వనమాల, జ్యోతి, సరస్వతి, శిరీష తదితరులు పాల్గొన్నారు.



## ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఆద్వర్యంలో రాస్తారోకో

**జాతీయ రహదారి దిగ్బందం**

*భూపాలపల్లిరూరల్, సెప్టెంబర్20, ప్రభాతవార్త*



పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఆద్వర్యంలో బుధవారం ప్రధాన రహదారి మోరంచపల్లి వద్ద రాస్తారోకో చేపట్టారు. దీంతో జాతీయ రహదారి దిగ్భందం కాగా గంట సేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జిల్లా ఉపాద్యక్షుడు దోర్నాల రాజేందర్ అద్యక్షత వహించగా ఎంఆర్‌పిఎస్ జిల్లా అద్యక్షుడు బట్టు విజయ్‌కుమార్, నాయకులు మేకల రమేష్, గాజుల బిక్షపతి, అంతడుపుల సురేష్, ఇంజపల్లి ప్రవీన్, నేరేళ్ల ఓదెలు, దోర్నాల భరత్, సిలివేరి పవన్, భార్గవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్‌లను అందజేసిన ఎమ్మెల్యే

*భూపాలపల్లిరూరల్, సెప్టెంబర్20, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార సంస్థ ఆద్వర్యంలో భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామంలో 39 మంది లబ్ధిదారులకు రూ. 7.09 లక్షల చెక్‌లను ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ మాట్లాడుతూ నాడు 51 ఎకరాల భూమిని కొనుగోలు చేసి మహిళలకు అందించామని, నిరుపేదల పక్షాన బిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మందల లావణ్యసాగర్‌రెడ్డి, సర్పంచ్ తాటికంటి శంకర్, ఉప సర్పంచ్ ఎండి మైనోద్దిన్, మాజీ మండల అద్యక్షుడు మందల రవీందర్‌రెడ్డి, మల్లేష్, రవీందర్‌రెడ్డి, రాజు, ఈడీ ఎస్సీ కార్పోరేషన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం ఒంటిగంట అయినా పత్తాలేని విద్యుత్ అధికారులు

మరిపెడ, సెప్టెంబర్20, (ప్రభాతవార్త)

మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట అయినప్పటికీ కార్యాలయం తలుపులు తీయకపోవడం వారికి ఉద్యోగంపై ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనం ఇదే. వివరాల్లోకి వెళితే.. మండలంలోని 44గ్రామపంచాయతీలలోని రైతులకు, విద్యుత్ వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అధికారులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ప్రజలను బహిరంగంగానే



విమర్శలు వస్తున్నాయి. విద్యుత్ అధికారులు సకాలంలో విధులకు హాజరుకాకపోవడం, వ్యక్తిగత పనులకు వెళ్లడం, ఫీల్డ్‌మీదికి, మీటింగ్‌లకు వెళ్లామని కార్యాలయానికి వచ్చిన వారితో చెప్పడం అధికారులకు పరిపాటిగా కొనసాగుతుంది. రైతులు విద్యుత్ పనుల నిమిత్తం సబ్‌స్టేషన్‌కు వెళ్లినా అధికారులు లేకపోవడంతో రైతులు చాలామంది వెనుతిరిగారు. అధికారుల నిర్లక్ష్యంతో ఇటు ప్రభుత్వంపై, అటు అధికారులపై పూర్తి విశ్వాసం కోల్పోయామని ప్రజల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు సకాలంలో విధులకు హాజరై విద్యుత్ వినియోగదారులకు రైతుల సమస్యలను త్వరితగతిన తీర్చాలని మండల రైతులు, వినియోగదారులు కోరుతున్నారు.

## మహిళ బిల్లు ఆమోదం పట్ల హర్షం

మహబూబాబాద్ టౌన్, (ప్రభాతవార్త)

దేశంలో మహిళ బిల్లు ఆమోదం పొందడం సంతోషకరంగా ఉందని మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి పద్మజ అన్నారు. బుధవారం బెల్లయ్యనాయక్ క్యాంపు కార్యాలయంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సోనియాగాంధీ సారథ్యంలో మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో యూపిఏ ప్రభుత్వంలోనే మహిళబిల్లు రాజ్యసభలో ఆమోదింప చేశారని ఆమె గుర్తుచేశారు. తదనంతరం లోక్‌సభలో కొన్ని సాంకేతిక కారణాల దృశ్య అది ఆమోదం పొందలేకపోయిందన్నారు. అదేబిల్లుకు లోక్‌సభకు రావడంతో కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతుతో మహిళ బిల్లుకు ఆమోదం కలిగిందన్నారు. మహిళ బిల్లు ఆమోదం రాజీవ్‌గాంధీ చిరకాల వాంచ అని సోనియాగాంధీ పార్లమెంట్‌లో సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్‌టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు



చెన్న సీతారాములు, పట్టణ ఎస్టిసెల్ అధ్యక్షుడు శంకర్‌నాయక్, భూక్య అశోక్, సునిల్, శ్రీను, మహిళలు రాధ, కాంతి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షునిగా మురళి

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్20, (ప్రభాతవార్త)



మహబూబాబాద్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షునిగా మోసంగి మురళిని నియమిస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచంద్రరావు బుధవారం ప్రకటించారు. విద్యార్థి దశ నుండే ఎబివిపిలో పనిచేసి పార్టీలో అనేక బాధ్యతలు నిర్వర్తించిన మురళిని గుర్తించి ఉపాధ్యక్షునిగా ఎంపిక చేసినట్లు తెలిపారు. మురళి మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యత అప్పగించిన పార్టీ జిల్లా అధ్యక్షునికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సతీయ్యకు, పార్లమెంట్ కోకన్వీనర్ సింగారపు సతీష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఒర్సు పద్మ, సయ్యద్ రేష్మ, శ్రీనివాసాచారి, క్యాచ్వాల్ శ్యామ్, సుందర్‌శర్మ, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందరికి అందుబాటులో సంక్షేమం

కురవి, సెప్టెంబర్20, (ప్రభాతవార్త)



ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ సారథ్యం లో నియోజకవర్గ ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నాయని ఆత్మ చైర్మన్ తోట లాలయ్య, బిఆర్ఎస్ యూత్‌రాష్ట్ర నాయకులు రవినాయక్‌లు అన్నారు. బుధవారం కొత్తూరు జి గ్రామంలో రూ.5లక్షల ఎస్‌డిఎఫ్ నిధుల నుండి సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా చేసి నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో పయనించేలా చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే రెడ్యాను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్ల కరుణాకర్, కృష్ణ, రాములు, సంపత్, రవి, ప్రసాద్, శివకృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో ఎస్ఎస్ఏ ఉద్యోగుల పూజలు

కురవి, సెప్టెంబర్20, (ప్రభాతవార్త)



గత 20రోజులుగా సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మె చేస్తున్నా ముఖ్యమంత్రి కేసీఆర్ కనీసం స్పందించకపోవడం బాధాకరం అని జెఏసీ జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న అన్నారు. బుధవారం భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెజిబివి మంజుల, స్వరూప, సిఆర్‌పిలు నవీన్, బాబులాల్, స్వాతి, వీణ, కల్పన, ఖాదర్, ప్రతాప్, కంప్యూటర్ ఆపరేటర్ భిక్షపతి, ప్రవీణ్, గణేష్, మెసెంజర్ సైదులు, శ్రీనివాస్, దర్గయ్య, వివిధ మండలాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## గణేష్ యువసేన ఆధ్వర్యంలో రెడ్‌స్టార్ క్లబ్‌కు సన్మానం



గార్ల, సెప్టెంబర్20 (ప్రభాతవార్త):

అనారోగ్యంతో చికిత్స పొందుతు అత్యవసర సమయాల్లో రక్తాన్ని అందించి ఆపదలో ఆదుకుంటున్న పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రెడ్‌స్టార్ బ్లడ్‌డోనర్స్ క్లబ్‌కమిటీకి గణేష్ యువసేనా ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వర్తక సంఘభవన్ గణేష్‌మండప ఆవరణంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి గౌరవించారు. ఈసందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతు కరోనా లాంటి ప్రాణాంతకర సమయాల్లో కూడ ప్రాణాలను లెక్కచేయక తెలుగు రాష్ట్రాలతో పాటు డిల్లీ, బెంగుళూరు వంటి రాష్ట్రాలలో కూడ రక్తదానం చేసి ఎంతో మంది ప్రాణాలను కాపాడటంలో నిరంతరం ఎంతో కృషి చేస్తుండటం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కన్వనర్ సిహెచ్ కొండల్‌రావు, కందునూరి శ్రీనివాస్, గణేష్‌యువసేనా సభ్యులు, తదితరులున్నారు.

## నియోజకవర్గ ఏ.బి బ్లాక్ అధ్యక్షులు జలీల్, సమ్రాజ్‌లు నిర్వహణ బాధ్యతలు

గార్ల, సెప్టెంబర్20 (ప్రభాతవార్త):





ఇల్లందు నియోజక వర్గంలో జరిగే కాంగ్రెస్ పార్టి కార్యాలపాలకు, నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేస్తు బాధ్యతలను నిర్వర్తించేందుకు ఎంపి జలీల్, తాడెం సామ్రాజ్‌లకు బాధ్యతలను అప్పచెప్పినట్లు కాంగ్రెస్‌పార్టి తెలిపింది. ఈసందర్భంగా ఎంపికైన జలీల్, సామ్రాజ్‌లు మాట్లాడుతు నియోజకవర్గంలో పార్టి నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేయడానికి ఏ పరిధిలో ఎంపి జలీల్, బిబ్లాక్ పరిధిలో తాడెం సామ్రాజ్‌లకు పార్టి కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను అప్పచెప్పి భద్రాద్రి కొత్తగూడెం డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య అధికారికంగా ధృవీకరించినట్లు తెలిపారు.

పార్టి నిర్వహించే కార్యక్రమాల్లో ఆఫీస్ బేరర్లుగా వ్యవహరించాలని ఆయన సూచించినట్లు వారు పెర్కొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఎన్నికలకు ప్రజాప్రతినిధులు సహకరించాలి



మరిపెడ, సెప్టెంబర్20, (ప్రభాతవార్త)

రాష్ట్రంలో త్వరలో జరుగనున్న ఎన్నికలకు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని తొర్రూరు ఆర్డీవో నర్సింహారావు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని స్థానిక తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు సైదులు ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ నాయకులు వ్యక్తిగత ద్వేషాలకు వెళ్లకుండా రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పాటిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## గౌరవవేతనం వద్దు.. కనీస వేతనం ముద్దు

మరిపెడ, సెప్టెంబర్20, (ప్రభాతవార్త)



గౌరవ వేతనం వద్దు.. కనీస వేతనం ముద్దు అని తెలంగాణ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో తమ డిమాండ్‌ల సాధనకై తలపెట్టినసమ్మెలో భాగంగా మున్సిపాలిటి కేంద్రంలో షాపు షాపుకు తిరిగి బిక్షాటన చేసి వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం మహాత్మగాంధీ విగ్రహానికి డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేసి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలన్నారు. గత 40సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో ఉద్యోగభద్రత లేక అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. నేటి కాలంలో ధరల పెరుగుదలకు అనుగుణంగా వేతనాలు లేకపోవడంతో ఆర్థికస్తోమత క్షీణించి అప్పుల ఊబిలో కూరుకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పుష్ప, జ్యోతి, కలమ్మ, రాములమ్మ, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పనికి తగినవేతనం చెల్లించాలి

గార్ల, సెప్టెంబర్20 (ప్రభాతవార్త):



ఎన్నో ఏండ్ల తరబడి తక్కువ వేతనంతో వెట్టిచాకిరిగా విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్న అంగన్‌వాడిలకు పనికితగిన వేతనం చెల్లించాలని ఐద్వ జిల్లా నాయకురాలు అలువాల సత్యవతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించాలని స్థానిక నెహ్రూ సెంటర్‌లో చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 10వరోజుకు చేరుకుంది. సమ్మెశిభిరాన్ని ఆమే సందర్శించి సంఘీభావం తెలిపి మాట్లాడుతు తమ హక్కులను కాపాడాలని అడపడుచులు కుటుంబాలను వదిలి రోడ్డెక్కి సమ్మెచేస్తు ఆర్తనాదాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకున్నా పాపానపోవడం లేదన్నారు. అంగన్‌వాడీలకు పనికితగిన వేనాలు ఇవ్వకపోవడంతో కుటుంబాల పోషణ నడవక ఆర్థికంగా, మానసికంగా ఆందోళనకు గురి అవుతునారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఐద్వ ఆధ్వర్యంలో సమ్మెకు సంఘీభావం తెలుపుతు ఆర్థికసహాయం అందించారు. ప్రజానాట్యమండలి మండల అధ్యక్షులు అలువాల రామకృష్ణ సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఏఎన్ఎంల ఆధ్వర్యంలో అంగన్‌వాడీలకు అల్పాహారం అందించారు. సంఘీభావ తెలిపిన వారిలో తాళ్లపల్లి రమాదేవి, ఉమా,సుజాత,లు ఉన్నారు. సమ్మెలో పాల్గొన్నవారిలో కందునూరి శ్రీనివాస్, అంగన్‌వాడి యూనియన్ జిల్లా, మండల నాయకులు నీలాదేవి, తాళ్ళూరిపద్మ, వసంత, సుజాత, కృష్ణకుమారి, శ్రీలక్ష్మీ, విక్టోరియా, ఎమ్మెలమ్మ, తదితరులున్నారు.

# కాంగ్రెస్ గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

నెల్లికుదురు, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త)

తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ ఇటీవల తుక్కుగూడ సభలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి తాను మండలాలు, గ్రామాలను తిరుగుతూ ప్రజలకు అవగాహణ కల్పిస్తున్నట్లు కాంగ్రేస్‌పార్టీ సీనియర్ నాయకులు, ఇటీవల గాంధీభవన్‌లో మహబూబాద్ ఎస్టీ నియోజకవర్గం నుండి తమకు శాసన సభకు పోటీ చేయడానికి అవకాశం ఇవ్వాలని ధరఖాస్తు చేసుకున్న అభ్యర్ధి రాయపురం సాంబయ్య తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో సంబందిత కాంగ్రేస్ గ్యారంటీ పథకాలపై భస్టాండ్ సెంటర్లో గోడపత్రికలను పంచుతూ అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....1) దారిద్రరేఖకు దిగువన ఉన్న మహిళలు మహాలక్ష్మి పేరుతో ప్రతినెల రూ. 25వందలు, రూ. 5వందలకు గ్యాస్ సిలిండర్, ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం (2) రైతు భరోసా పేరుతో సంవత్సరానికి రైతులు ,కౌలు రైతులకు రూ. 15వేలు, వ్యవసాయ



కూలీలకు రూ. 12వేలు, వరిపంటకు రూ. 5వందలు బోనస్ (3)గృహజ్యోతి పథకంతో ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వడం (4) ఇందిరమ్మ ఇండ్లపేరుతో రూ. 5లక్షలు (5) యువ వికాసం పేరుతో విద్యార్థులకు రూ. 5లక్షల భరోసా (6) పెన్షన్ రూ. 4వేలు అందచేత వంటి ఆరు గ్యారంటీలను కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, రావడంతోనే రాష్ట్రంలో అమలు చేస్తుందన్నారు. ఈ సిక్సు గ్యారంటీలను తండా, గ్రామం, పట్టణాల్లోని వాడవాడల ప్రజలకు వివరించడానికి కార్యకర్తలు నడంబిగించాలని, ప్రజలు కాంగ్రేస్ పార్టీని ఆశీర్వదించి, కాంగ్రేస్ పార్టీకి ఓటు వేసి అండగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షునిగా ప్రభాకర్‌రెడ్డి

నెల్లికుదురు, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త)



మండలంలోని మేచరాజుపెల్లి గ్రామానికి చెందిన భర్నే ప్రభాకర్‌రెడ్డిని జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షునిగా నియమించినట్లు బిజేపి జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచందర్ రావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రభాకర్‌రెడ్డి మాట్లాడు తూ....జిల్లాలో కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో బిజేపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ రైతులకు అందచేస్తున్న వివిద సంక్షేమ పథకాలను రైతుల్లోకి తీసుకెళ్తామన్నారు. రాబోవు ఎన్నికల్లో మానుకోట నియోజకవర్గంలో బిజేపి జెండా ఎగురవేస్తామని దీమా వ్యక్తం చేశారు. తనను గుర్తించి పార్టీలో జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షునిగా నియమకానికి సహకారించిన జిల్లా పార్టీ అధ్యక్షులు రామచందర్‌రావు, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్‌నాయక్, బిజేవైఎం రాష్ట్ర నాయకులు మదన్‌లాల్, మేచరాజుపెల్లి గ్రామశాఖ అధ్యక్షులు కోటగిరి మురళితోపాటు పేరుపేరున బిజేపి జిల్లా, మండల నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి ఆస్తులు కబ్జా అవుతున్న పట్టించుకోని అధికారులు

కోల్‌బెల్ట్, సెప్టెంబర్20, (ప్రభాతవార్త)



భూపాలపల్లి ఏరియాలో సింగరేణి ఆస్తులు కబ్జాకు గురవుతున్నా స్థానిక అధికారులు పట్టించుకోవటం లేదని ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య ఆరోపించారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్అండ్‌పీస్ విభాగం పరిధిలో ఖాళీగా ఉన్న కాలి జాగాపై కన్నేసిన అధికార పార్టీ నేతలు ఏరియా వర్క్‌షాపు పక్కన గల బ్యారక్స్‌లో నివాసం ఉంటున్న కార్మిక కుటుంబాలను జిల్లా గ్రంథాలయం కోసం హుటాహుటిన కాలిచేయించటం జరిగిందని అన్నారు. తిరిగి పర్మినెంట్ భవనం కోసం ఎస్అండ్‌పీస్ పరిధిలోని 10 గుంటల స్థలంలో పర్మినెంట్ భవనం కోసం పూజా కార్యక్రమాలు నిర్వహించారని ఆరోపించారు. సింగరేణి సెక్యూరిటి సిబ్బంది ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నప్పటికి అధికార పార్టీ నాయకులు అట్టి స్థలంను కబ్జా చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సెక్యూరిటి ఇతర అవసరాలకు అట్టి స్థలం అవసరం ఉన్నా అధికార పార్టీ నేతలు దక్కించుకోవటం సరికాదన్నారు. సింగరేణి స్థలాలను ఇష్టారాజ్యంగా ప్రభుత్వ అవసరాల కోసం తీసుకుంటున్నా అధికారులు పట్టించుకోవటం లేదన్నారు. ఈ విషయంలో ఐఎన్‌టియుసి పోరాట కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ వైస్ ప్రసిడెంట్ పసునూటి రాజేందర్, నాయకులు సిరంగి రాజయ్య, వేణుగోపాల్, రాంబాబు, నాగరాజు, బండి శ్రీనివాస్, క్రిష్ణ, వెంకటేష్, లక్ష్మినారాయణ, రాజేష్, అశోక్, రాంచందర్, దేవిలాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల పక్షాన బీఆర్ఎస్ ఎప్పుడు అండగా ఉంటుంది

### - భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 20, (ప్రభాతవార్త):



నిరుపేదల పక్షాన బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామంలో షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 39 మంది భూమి కొనుగోలు పథకం లబ్దిదారులకు పంట సహాయం కింద రూ. 7,09,195 విలువ గల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రంలో భూమి ధరలు ఆకాశాన్ని తాకిన తరుణంలో గృహలక్ష్మీ పథకంలో అర్హులైన వారికి త్వరలోనే ఇళ్ళు నిర్మించుకునే అవకాశం సీఎం కేసీఆర్ కల్పించారన్నారు. దళిత కుటుంబాల్లో వెలుగులు నింపాలని దళిత బంధు పథకం అమలులోకి తీసుకొచ్చిందన్నారు. అనంతరం గ్రామానికి చెందిన ఇరువురు లబ్దిదారులకు రూ. 51వేల విలువ గల సీఎం సహాయనిధి చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ ఈడీ వెంకటేశ్వర్లు, ఎంపీపీ మండల లావణ్య, సర్పంచ్ శంకర్, ఉప సర్పంచ్ మైనోద్దీన్, మాజీ మండల అధ్యక్షులు రవిందర్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

పెద్దవంగర, సెప్టెంబర్20, (ప్రభాతవార్త)




మండలకేంద్రంలో రాపోలు యాకయ్య (85)అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ టిపిసిసి సభ్యురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ బాధిత కుటుంబానికి ఆర్థికసాయం చేశారు. ధైర్యంగా ఉండాలని కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, ముద్దసాని రవి, దుంపల శ్యామ్, సత్తయ్య, శ్రీనివాస్, యాకయ్య, రాము, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన ఇద్దరు విద్యార్థినీలు

### -అభినందించిన ఉపాధ్యాయ బృందం

చిట్యాల, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త)



మండలంలోని చల్లగరిగ హైస్కూల్ విద్యార్థులు రన్నింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు జంపయ్య తెలిపారు. ఈనెల 17న జిల్లా స్థాయిలో అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రన్నింగ్ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచినట్లు చెప్పారు. అండర్16, 800మీటర్స్ రన్నింగ్‌లో డి.వైష్ణవి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి గోల్డ్‌మెడల్ సాధించి, రాష్ట్రస్థాయికి ఎంపికైందని తెలిపారు. అలాగే అండర్ 18, 800మీటర్స్ రన్నింగ్‌లో బి.అక్షయ సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైందని, ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ రఘుపతి, పిఈటి స్వరూపరాణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కేటీపీపీలో నిలిచిన 500మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి

### -పగిలిన బాయిలర్ ట్యూబ్‌లు

గణపురం, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త)

మండలంలోని చెల్పూర్ శివారులోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో 500మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి బుధవారం నిలిచిపోయింది. విద్యుత్ కేంద్రంలోని బాయిలర్ ట్యూబ్ లీకేజీ కావడంతో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయినట్లు అధికారులు తెలిపారు. ఆబాయిలర్ ట్యూబ్‌ల మరమ్మత్తుల అనంతరం తిరిగి విద్యుత్ ఉత్పత్తి పునఃప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు.

## రాంనగర్ గణనాథుని వద్ద మహాన్నాదానం

### - వందలాదిగా తరలొచ్చిన భక్తజనం

భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 20, (ప్రభాతవార్త):

భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని 16వ వార్డు రాంనగర్‌కాలనీలో బుధవారం మహాన్నాదాన కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం బాల వినాయక కమిటీ ఆధ్వర్యంలో కమిటీ కన్వీనర్ 16వ వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ నేతృత్వంలో అన్నదానం చేపట్టారు. దీంతో రాంనగర్‌తో పాటు సుభాష్‌కాలనీ, ఇతరత్రా కాలనీల నుంచి చిన్నాపెద్దా అనే తారతమ్యం లేకుండా వందలాది మంది భక్తులు హాజరై గణనాథుడికి మొక్కులు చెల్లించి అన్నదానం గావించారు. వీటితో పాటు పట్టణంలోని పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద సైతం అన్నదానం కార్యక్రమం చేపట్టారు.

## ఏజెన్సీ ప్రాంతంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

**-బీఎస్పీ ఖానాపూర్ నియోజక వర్గ నాయకులు**



**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
ఏజెన్సీ ప్రాంతంలోనిన మారుమూల గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని బీఎస్పీ ఖానాపూర్ నియోజక వర్గ నాయకులు రాందాస్ అన్నారు. బుధవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో పీఓ చాహత్ బాజ్ పాయ్‌కు వినతి అందజేశారు. విష జ్వరాలను కట్టడి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ కార్యదర్శి రాందాస్, మండల అధ్యక్షుడు పెందూర్ అంకుష్, ఉట్నూర్ మండల అధ్యక్షుడు చిట్టీ మల్లి వెంకటేష్, నాయకులు దాసం క్రాంతి, మెస్రం మురారి తదితరులు పాల్గొన్నారు.

## జనం పాటల జాతరను విజయవంతం చేయండి

**-ఇంద్రవెల్లి మండల కో ఆప్షన్ సభ్యులు మీర్జా జిలాని బేగ్**



**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
ఈనెల 23న ఖానాపూర్ పట్టణ కేంద్రంలో అన్వేషణ ఎస్ 90 న్యూస్ సమర్పిస్తున్న జనం పాటల విజయవంతం చేయాలని మండల కో ఆప్షన్ సభ్యులు మీర్జా జిలానీ బేగ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈకార్యక్రమం ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు నాలుగు గంటల నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మర్కగూడ ఉప సర్పంచ్ వాఘ్మారే సూర్యకాంత్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి మసూద్, బీఆర్ఎస్ నాయకులు జాదవ్ ప్రకాష్, ఆచార్య గోపినాథ్, హన్వతే సధాకర్, వెంకటి, కాంబ్లే భగవాన్ పాల్గొన్నారు.

## అన్ని దానాలలో రక్తదానం గొప్పది



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
వినాయక చవితి సందర్భంగా ఇంట్లో పూజ చేయలేక దేవుణ్ణి మొక్కే సమయంలో తన చిన్న కుమారుడి అనారోగ్యం ఇంట్లో పండుగ లేకుండా చేసింది. ఆదిలాబాద్ పట్టణంలోని మహాలక్ష్మి వాడకు చెందిన మహేష్ అనే 13 ఏండ్ల బాలుడికి అనారోగ్యంతో ప్లేట్లెట్స్ పడిపోవడంతో రిమ్స్ ఆస్పత్రిలో చేరిన వారి రిపోర్టును బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వింగ్ బీఆర్ఎస్ సోషల్ మీడియా యువ నాయకులు మజర్ భాయ్ గమనించి తక్షణమే బజార్‌హత్నూర్ మండలంలోని భూతాయి గ్రామం నుంచి కలీమ్, నాహిద్ అనే ఇద్దరు దాతలను రప్పించి రక్తదానం చేపించి దగ్గరుండి మహేష్‌కు ప్లేట్లెట్స్ ఎక్కించి ఆ బాలుడికి అండగా నిలిచారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్‌బాయ్‌కి మహేష్ తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

## బోరుబావికి మరమ్మతులు



**నేరడిగొండ, ప్రభాతవార్త:**
మండలంలోని సవర్గం గ్రామానికి చెందిన పెద్దమ్మ టెంపుల్ వద్ద పాడైన బోరుబావుని బుధవారం ఎంపీపీ సజన్ మరమ్మతులుచేయించారు. ఈ బోరుబావుకి ఎంపీపీ నిధులను వెచ్చించారు. ఈసందర్భంగా గ్రామస్తులను ఆయనను అభినందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కల్యాణి మహేందర్, తేజాపూర్ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పరీక్షలు విధిగా చేయించుకోవాలి

**జైనథ్, ప్రభాతవార్త:**



మండలంలోని ఆయా గ్రామాల్లో గల ప్రజలు ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పరీక్షలు విధిగా చేయించుకోవాలని గిమ్మ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుచల అన్నారు. బుధవారం జైనథ్ మండలంలోని గిమ్మ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలువురికి క్యాన్సర్ థర్మల్ స్కీనింగ్ టెస్టులను నిర్వహించారు. ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా వివిధ రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులు మాత్రలను అందజేశారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ అక్తర్ హుస్సేన్, హెచ్ఈఓ జావిద్, అహ్మద్, ఫార్మసిస్టులు సంధ్యారాణి, విజయ పాల్గొన్నారు.

## పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలి

**-ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ**

**-మాదిగ ఉపకులాల నిరసన ప్రదర్శన**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. జిల్లా కేంద్రంలోని కొమురంభీం చౌక్ కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్సీ వర్గీకరణ బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాలోలన ప్రవేశ పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ మాదిగల పక్షాన పార్లమెంట్‌లో వర్గీకరణపై గట్టిగా డిమాండ్ చేయాలని కోరుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో బేడ బుడగ జంగాల జిల్లా అధ్యక్షులు, పసుపుల రాజు కడమంచి వెంకటేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సుద్దాల గంగన్న శివకుమార్, దినేష్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు అందించాలి

**-భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు**

**-పీఏసీఎస్ చైర్మన్ డోంగ్రే మారుతి పటేల్**



**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో గణేష్ ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో కోలువుదిరిన గణనాథుడిని మంగళవారం పీఏసీఎస్ చైర్మన్ మారుతిపటేల్ డోంగ్రే దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు వినాయక చవితి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



**ఉట్నూర్, ప్రభాతవార్త:**
మండలంలోని అల్లంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ జిల్లా నాయకులు దాసండ్ల ప్రభాకర్ తల్లి దసండ్లా శాంతమ్మ సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న ఉట్నూర్ మండల ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు దాసండ్ల ప్రభాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కో ఆప్షన్ రషీద్, ఆత్రం లచ్చు పటేల్, ఎంపీటీసీ, మాజీ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సింగారి భారత్, మారప బాజీరావు, దంతంపల్లి ఎంపీటీసీ కొడపా అనుసాయ, భీంరావు, భూమన్న, లక్కారం ఉప సర్పంచ్ సత్తన్న, కాటం రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ శంపుర్ భగవంత్‌రావు పాల్గొన్నారు.

## స్పందించిన అధికారులు



**నేరడిగొండ, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని పాడైన బోర్ల యొక్క మోటార్లను ఎంపీడీఓ అబ్దుల్ సమన్ గ్రామస్తులు ఫిర్యాదు మేరకు వెంటనే స్పందించి పాడైన బోర్ మోటార్ల తీసివేసి గ్రామ పంచాయతీ నిధులతో కొత్త బోర్ మోటార్లను తెప్పించారు. బుధవారం పాడైన బోరుబావిలలో బోర్ మోటార్లను తీసివేసి కొత్త మోటార్లు వేయించారు. అంతేకాకుండా పంచాయతీ సెక్రెటరీ రాఘవేంద్ర దగ్గర ఉండి మరి మోటార్లను వేయించడం జరిగింది. కొత్త మోటార్లు వేయడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని రోజులుగా నీటితో ఎన్నో ఇబ్బందులు కలిగాయని ఆ ఇబ్బందులను అర్థం చేసుకొని మా బాధలను అర్థం చేసుకున్నందుకు ఎంపీడీఓ అబ్దుల్ సమాద్, పంచాయతీ సెక్రటరీ రాఘవేంద్రకు ప్రత్యేకంగా అభినందించారు.

# కబ్జాలో పర్వతగిరి చెరువు

**నాలుగు గ్రామాల నర్సరీలు,క్రీడా ప్రాంగణాలు**

**పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ దామాలు ఆ చెరువులోనే**

**రైతుపట్ల పట్టింపులేని అధికారులు**

**నీటి పారుదలశాఖ ఏం చేస్తున్నట్లు..?**

**పంటలనుసైతం నిలుపుదల చేసిన ఆ చెరువు ఆయకట్టుదారులు**

**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త**

రైతే రాజు అని పేరుకు మాత్రమే మాటలు చెబుతూ ప్రభుత్వాలు కాలాన్ని వెళ్లదీస్తున్నారని రైతులకు ఇబ్బందులు జరిగినప్పుడు తూతూ మంత్రంగా తప్పించుకుంటున్నారనే చర్చ జరుగుతుంది. వివరాల్లోకి వెళితె.. మండలంలోని పర్వతగిరి గ్రామంలోని ప్రధాన రోడ్డుకు ఆనుకొని ఉన్న చెరువులో నాలుగు గ్రామపంచాయతీలకు సంబందించిన వైకుంఠ దామాలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, నర్సరీలను ఆ చెరువులో నిర్మించడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. నీటిపారుదల శాఖ ఈ తంతు జరుగుతున్నా చూసి చూడనట్లు వ్యవహరించడంలో అంతర్గత ఒప్పందాలు ఏమైనా చేసుకున్నారా అనే అనుమానాలు రెకెత్తిస్తున్నాయి. ఆ చెరువు కింద పంటలు వేసిన రైతుల బాధ నీటి పారుదల శాఖకు పట్టక పోవడం అత్యంత బాధాకరం అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో ప్రభుత్వ స్థలాలు ఉన్నప్పటికీ చెరువులను ఎంచుకొని స్థానిక సర్పంచ్‌లు ఎదేచ్చగా నిర్మిస్తున్న పంచాయతీరాజ్‌శాఖ బిల్లులను ఏలా చేసిందని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వారు కూడా ఒప్పందంలో భాగమేనా అని గ్రామాల్లో చర్చ సాగుతుంది. పర్వతగిరి గ్రామపంచాయతీ పరిధిలోని వైకుంఠదామం, పల్లెప్రకృతివనం, నర్సరీ, సోమ్లతండా పరిధిలోని క్రీడాప్రాంగాణం, నర్సరీ, వైకుంఠదామం, లక్మ తండా పరిధిలోని వైకుంఠదామం, నర్సరీలతో పాటు చోక్లతండా పరిధిలోని పల్లెప్రకృతివనం ఆ చెరువులోనే నిర్మించినా అధికారుల అలసత్వం ఏమాత్రం ఉందో అర్థమవుతుందని అంటున్నారు. ఆ చెరువు కింద పంటలు పండించుకునే రైతులు ఇప్పుడు నీరు సరిపోక కొంతమంది రైతులు తమ పంటలను సైతం నిలుపుదల చేసుకున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు పూర్తి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధిత గ్రామాలకు చెందిన ప్రజలు కోరుతున్నారు.






## ప్రమాదకరంగా ప్రధాన రహదారి



**ఇనుగుర్తి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన చెరువుకట్ట నెల్లికుదురు,కేసముద్రం వెళ్ళు ప్రధాన రహదారిపై ఇటీవల జులైలో కురిసన వర్షాలకు కట్టకు రంధ్రం(బుంగ)పడి కట్ట కిందికి కుంగి పోతుందనే ఉద్దేశ్యంతో అప్పటి తహాశీల్దార్ అబిదలీ తాత్కలిక మరమత్తుకై మట్టినిపోయించారు. కట్టపై పోసిన మట్టి ప్రస్తుతం కురుస్తున్న అడపాదడప వర్షాలకు కరిగి ప్రమాధకరంగా మారుతున్నప్పటికి సదరు అర్‌అండ్‌బి అధికారులు ఇప్పటివరకు కన్నెత్తి చూడకపోవడం దారుణమని మండల ప్రజలు ఆగ్రహాం వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల ఇదే ప్రదేశంలో మండల కేంద్రానికి చెందిన నాగెల్లి ప్రభాకర్ బైక్‌పై వెళ్తుండగా మట్టికుప్ప వద్ద ప్రమాధం జరుగడంతో ఒకరికి చేయి విరిగిన సంఘటన నెలకొంది.ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రమాధాలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఆదర్శపాఠశాల విద్యార్థిని

**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్20, ప్రభాతవార్త**

ఇటీవల మహబూబాబాద్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమెన్ జిల్లాస్థాయి పోటీలలో అనంతారం ఆదర్శపాఠశాలకు చెందని సిఈసి విద్యార్థిని ధరావత్ హరిక అత్యుత్తమ ప్రతిభ కనబర్చి 3000మీటర్లు, 5000మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానం సాధించి ఖెలో ఇండియా ఉమెన్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థిని ఎంపికైందని ప్రిన్సిపల్ డి.అమరావతి తెలిపారు. ఈ నెల 21న హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా హరికను ఉపాధ్యాయబృందం, పిడి వర్మ అభినందించారు.



## రైల్వే మూడవ లైను సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి



**మహబూబాబాద్, సెప్టెంబర్20, ప్రభాతవార్త**

రైల్వే మూడవలైను సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైల్వే మూడవలైను కొరకు జిల్లాలోని కురవి, గార్ల, కేసముద్రం మండలాలోని గ్రామాల్లో 59.14ఏకరాల భూసేకరణ చేపట్టడం జరిగిందన్నారు. సర్వే చేసిన భూముల రైతులతో మాట్లాడి ఒప్పించాలన్నారు. భూసేకరణ కొరకు రైతులకు అందజేసిన నష్టపరిహారం వారి ఖాతాలలో జమ అయిందా లేదా పరిశీలించాలన్నారు. సాలార్‌తండా నుండి ఆర్తీగార్డెన్ వరకు ఉన్న 6కిలోమీటర్ల రహదారిని సిబ్బందిని రెండు బృందాలుగా చేసి 15రోజుల్లో పూర్తి చేయాలని ఆర్డివోను ఆదేశించారు. జాతీయ రహదారి 365బొద్దుగొండ, వేపచెట్టు తండాల వద్ద రహదారి పనులను చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జాతీయ రహదారుల ఈఈ విద్యాసాగర్, ఆర్డివోలు అలివేలు, నర్సింహరావు, సర్వే అధికారి నర్సింహమూర్తి, ఆయా మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు సంజయ్, భాస్కర్ పాల్గొన్నారు.

## రుణమాఫీ లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలి

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన లక్షరూపాయల లోపు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో రుణమాఫీ జీవో 58, 59, గృహలక్ష్మి, ఆసరా పెన్షన్, నివాస స్థలాల పట్టాల పంపిణీ జీపీ కార్యాలయ భవన నిర్మాణం, తెలంగాణకు హరితహారం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రుణమాఫీ పథకం అర్హులైన లబ్ధిదారులకు అందచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్‌నుంచి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణమాఫీ పథకం సంబంధించి నిధులు బ్యాంకులలో జమ చేయడం జరిగిందన్నారు. అర్హత గల రైతుల ఖాతాల వివరాలు అందించని వారి వివరాలు సేకరించి పోర్టల్ బ్యాంకుల వారిగా నమోదు చేసేందుకు చర్యలు చేపట్టడంతోపాటు వ్యవసాయ సాగుకు అవసరమైన ఎరువుల నిల్వలు అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ భూములలో నివాసం ఏర్పాటు చేసుకున్న అర్హులైన వారి భూముల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం జీవో నెం.58, 59ద్వారా అవకాశం కల్పించి 58లబ్ధిదారులకు పట్టాలు అందించడం జరిగిందని 59కింద దరఖాస్తు చేసుకున్న వారికి నోటీసులు అందించడం జరిగిందని, జీవో నిబంధనల మేరకు ప్రభుత్వ రుసుము చెల్లించిన వారి భూముల క్రమబద్ధీకరణకు చర్యలు తెలిపారు. ఇంటి నివాసం స్థలం కలిగిన అర్హులైన వారికి ప్రభుత్వం గృహలక్ష్మీ పథకం కింద అందిస్తున్న ఆర్థికసహాయం కొరకు దరఖాస్తు చేసుకున్న వారి సంబంధిత వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఆసరా పెన్షన్ పొందుతూ మరణించిన పెన్షన్ దారుల స్థానంలో కుటుంబ సభ్యులలో అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములలో నివాస స్థలాలకు పట్టాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగు లక్ష్యాలను పూర్తిచేసి మరింత సాగు విస్తీర్ణం పెంచే విధంగా రైతులను ప్రోత్సహిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ హరితహారం పథకం కింద జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు చేపట్టడంతోపాటు సంపద, వనాల కింద మొక్కలు నాటేందుకు ప్రత్యేక దృష్టిసారించడం జరుగుతుందని తెలిపారు. వీడియె కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ శివలింగయ్యతోపాటు అదనపు కలెక్టర్ సుహాసిని, డీఈవో వినోద్‌కుమార్, పీఆర్ ఈఈ చంద్రశేఖర్, హౌసింగ్ ఈఈ దామోదర్, ఉద్యానవనశాఖ అధికారిణి కెఆర్.లత, ఎల్‌డీఎం శ్రీధర్, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.






## నాసిరకం విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

**హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**హన్మకొండ,ప్రభాతవార్త**

నాసిరకం విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.బుధవారం కాజీపేటలో గల ఎరువుల దుకాణంను ఆకస్మికంగా తనిఖీ చేశారు.రికార్డులు,స్టాక్ నిల్వలు,బిల్లు పుస్తకాలు,స్టాక్ ఇన్వాయిస్‌లను పరిశీలించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడారు.స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు.విత్తనాలు,పురుగు మందులను అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎంఆర్‌పి ధరలకే కంటే ఎక్కువ విక్రయిస్తే లైసెన్స్ రద్దుచేస్తామన్నారు.రైతులకు విక్రయించిన ఉత్పత్తులకు సంబంధించి నగదు బిల్లులు ఇవ్వాలన్నారు.దుకాణాల్లో లైసెన్స్ కనిపించేలా ప్రదర్శించాలన్నారు.

